


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


శ్రీలంక శుభారంభం

-20 పరుగుల తేడాతో ఐర్లాండ్‌పై గెలుపు




సంపుటి : 14 | సంచిక : 41 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 09-02-2026 | పేజీలు :12 | వెల :03/-


## జగన్‌కు సూటి ప్రశ్నలు వేసిన నాగబాబు



**అమరావతి, ఫిబ్రవరి 08:**
కులం అనేది బై బర్త్.. కానీ బై ఛాయిస్ కాదని జనసేన పార్టీ ఎమ్మెల్సీ కె.నాగబాబు స్పష్టం చేశారు. కానీ ఎలా బతకాలో మనం నిర్ణయించుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో ప్రాక్టికల్‌గా ఉంటూ వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా మాట్లాడాలని అభిప్రాయపడ్డారు. ఆదివారం నాడు తన ఎక్స్ ఖాతా వేదికగా వీడియో విడుదల చేసిన ఎమ్మెల్సీ నాగబాబు.. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌తోపాటు ఆ పార్టీ నేతలకు పలు ప్రశ్నలు సంధించారు. ఆయన ఏమన్నారంటే.. 'పెద్ద సంఖ్యలో ఉన్న కులాలు.. చిన్న సంఖ్యలో ఉన్న కులాల వారిని ప్రోత్సహించాలని, అప్పుడే సామాజిక న్యాయం జరుగుతుందని పవన్ కళ్యాణ్ చెప్పారు. రాష్ట్రంలో అధిక శాతం ఉన్న కాపులు పెద్దన్న పాత్ర పోషించాలని పవన్ ప్రకటించారు. అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో నలభై శాతం కాపులు ఉన్నప్పటికీ.. బీసీ సోదరుడు కొణతాల రామకృష్ణకు టికెట్ ఇచ్చారు. కాపులు, బీసీలు కలిసి పని చేసి రామకృష్ణను గెలిపించుకున్నారు."విశాఖపట్నం సౌత్‌లో కూడా కుల సమీకరణలు పక్కన పెట్టి బీసీ యాదవ సోదరుడు వంశీ కృష్ణకి సీటు ఇచ్చారు. కులాలను పక్కన పెట్టి.. అందరూ సమానమనే భావనతో పవన్ ముందుకు సాగుతున్నారు. వైసీపీ నాయకులకు ముని శాపం ఉంది.. వారు నిజాలు చెబితే.. తల వెయ్యి ముక్కలయ్యి చస్తారు. నోరు విప్పితే చాలు.. అబద్ధాలు.. బూతులు.. ఇవే వారికి తెలుసు. చిన్న అవకాశం వచ్చినా కులాలను రెచ్చగొట్టి.. కుల రాజకీయాలు చేయడం వారికి వెన్నతో పెట్టిన విద్య. ముఖ్యమంత్రిని బండ బూతులు తిడితే జైల్లో పెట్టక ముద్దు పెట్టుకుంటారా?. ఇలాంటి వారికి కులాన్ని ఆపాదించి కుల చిచ్చు పెట్టేవారిని కూడా అరెస్టు చేస్తే దరిద్రం వదలిపోతుంది.

## అమరావతిలో క్వాంటం వ్యాలీతో నూతన అధ్యాయానికి శ్రీకారం: మంత్రి జనార్దన్ రెడ్డి



**అమరావతి, ఫిబ్రవరి 8**
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో క్వాంటం వ్యాలీ నిర్మాణంతో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దీజ వ్యాఖ్యానించారు. సిలికాన్ వ్యాలీ తరహాలో భవిష్యత్తు ప్రపంచ టెక్నాలజీకి అమరావతి క్వాంటం వ్యాలీ వేదిక కానుందని పేర్కొన్నారు. దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీ మన రాష్ట్రంలో ఏర్పాటు కావడం మనందరికీ గర్వకారణమన్నారు. శనివారం అమరావతిలోని క్వాంటం వ్యాలీ సెంటర్ వేదికగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

## కాంగ్రెస్ అంటేనే సామాజిక న్యాయానికి చిరునామా

**ఫిబ్రవరి 8 పల్లె వెలుగు**
రాజకీయాలకు అతీతంగా జిల్లాను అభివృద్ధి చేస్తానని పౌరసరఫరాల, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి జిల్లా కేంద్రంలోని ఎంజీరోడ్డు మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. అని స్పష్టం చేశారు. కార్యకర్తల కృషితోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, వారి కష్టాన్ని ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకొని ఆదుకుంటామన్నారు. గతంలో పేదలకు దొడ్డు బియ్యం పంపిణీచేస్తే అడ్డదారిపట్టేదని, ప్రస్తుతం కాం గ్రెస్ ప్రభుత్వం పేదలకు ఉచితంగా సన్నబియ్యంతో వారి ఆకలి తీరుస్తోందన్నారు. సన్నబియ్యం పథకం ముమ్మాటికీ గేమ్‌చేంజర్ అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కొత్తగా 40లక్షల కొత్త రేషన్‌కార్డులు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాని కే దక్కిందన్నారు.

## మోడీ తీరు నామ్ నరేంద్ర -కామ్ సరెండర్




అమెకాతో కుదిరిన వాణిజ్య ఒప్పందం ఇండియాకు గ్రేట్ డీల్ కాదని, ఇది దేశ ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలిగించే బ్లాక్ డీల్ అని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ తీరు నామ్ నరేంద్ర.. కామ్ సరెండర్ అన్నట్లుగా ఉందని వ్యాఖ్యానిస్తూ, ఆయన అమెరికా చేతిలో కీలుబొమ్మలా మారారని ఆరోపించారు. అగ్రరాజ్యం బ్లాక్ మెయిల్‌కు తలొగ్గి దేశ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టారని, ఈ వాణిజ్య ఒప్పందం దేశ భవిష్యత్తుకు పొంచి ఉన్న ప్రమాదమని హెచ్చరించారు. సున్నా సుంకాలతో భారత మార్కెట్‌ను అమెరికా ఉత్పత్తులకు తెరిచేస్తే స్వదేశీ ఉత్పత్తులకు ఇది మరణశాసనమేనని షర్మిలా అన్నారు. దేశ రైతాంగానికి, పరిశ్రమల రంగానికి ఇది నిజంగా బ్లాక్ డే అని వ్యాఖ్యానిస్తూ, మోడీ చేసిన ఈ బ్లాక్ డీల్ మన రూపాయి భవితవ్యాన్నే దెబ్బతీసేలా ఉందని, భారత ఆర్థిక వ్యవస్థపై దీర్ఘకాలిక ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ఇండియా ఎగుమతులపై అమెరికా సుంకాలు 18 శాతం తగ్గిస్తే, ఆ దేశ దిగుమతులపై మోడీ ప్రభుత్వం సుంకాలు సున్నాగా చేయడం ఏమిటని ప్రశ్నించారు. మన దేశ ఉత్పత్తులపై మొన్నటిదాకా అమెరికా విధించిన పన్నులు కేవలం 5 శాతం లోపే ఉన్నాయని, వాటిని 5 నుంచి 50 శాతం వరకు పెంచి, ఇప్పుడు అందులో 18 శాతానికి తగ్గిస్తే దాన్ని భారత్‌కు లాభం ఎలా అంటారని నిలదీశారు. సుంకాలు తగ్గడంతో భారత్‌కు దక్కే ప్రయోజనం కంటే, సున్నా సుంకాలతో అమెరికాకు మాత్రం వంద శాతం లాభమని, ఇండియా రైతులకు ఉరి పెట్టి అమెరికా వ్యవసాయ రంగానికి మోడీ గ్రేట్ డీల్ ఇచ్చారని విమర్శించారు. 50 శాతం పెంచుతామని ట్రంప్ బహిరంగంగా హెచ్చరిస్తున్నారంటే ఇది స్పష్టమైన బ్లాక్ మెయిల్ కాదా అని ప్రశ్నించారు. ట్రంప్ పెట్టిన భయానికి మోడీ బయటపడ్డారంటే అది విదేశాల ఎదుట సాగిలపడినట్లే అవుతుందని వ్యాఖ్యానించారు.




## పిట్టకథలతో ప్రజలను కేసీఆర్ మోసం చేశారు: సీఎం రేవంత్

**భూపాలపల్లి, ఫిబ్రవరి 08: పల్లె వెలుగు**
పాత జిల్లాల రద్దు, కొత్త జిల్లాల ఏర్పాటు ఆలోచన ప్రభుత్వానికి లేదని ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కానీ పునర్వ్యవస్థీకరించాలనే ఆలోచన మాత్రమే ఉందని తెలిపారు. బహిరంగంగా ప్రజల సూచనలు తీసుకునే ఆలోచన చేస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నాడు చెల్పూర్‌లో ఏర్పాటు చేసిన 'ప్రజాపాలన– ప్రగతిబాట' బహిరంగ సభలో ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. భూపాలపల్లి జిల్లాను రద్దు చేస్తామని బీఆర్ఎస్ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ మండిపడ్డారు.

## మూతపడనున్న మద్యం దుకాణాలు

**-జిల్లా ఎక్సైజ్ అధికారి విష్ణుమూర్తి**

**పల్లె వెలుగు**
మునిసిపల్ ఎన్నిక ల నేపథ్యంలో నేటినుంచి ఈ నెల 11వ తేదీ సాయంత్రం వరకు మద్యం షాపులు మూసివేస్తామని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎం.విష్ణుమూర్తి తెలిపారు. ఆదివారం మద్యం దుకాణాల మూసివేతపై ఆయన వివరాలు వెల్లడించారు. మునిసిపల్ ఎన్నిక ల నేపథ్యంలో నేటినుంచి ఈ నెల 11వ తేదీ సాయంత్రం వరకు మద్యం షాపులు మూసివేస్తామని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎం.విష్ణుమూర్తి తెలిపారు. ఆదివారం మద్యం దుకాణాల మూసివేతపై ఆయన వివరాలు వెల్లడించారు.




- ఆపరేషన్ ఆకర్ష్‌తో ప్రతిపక్షాలు అతలాకుతలం
- మూడవ స్థానంలో నిలిచే అభ్యర్థుల ఓటర్లపై దృష్టి

**పల్లె వెలుగు**
మున్సిపల్ ఎన్నికల ప్రచారం వేడెక్కడంతో పాటు రోజు రోజుకు రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. ఓటరు దేవుళ్ల ఆశీర్వాదం ఎవరికి ఉంటుందోననే చర్చ నడుస్తుండగా, పోటీలో ఉన్న ఆయా పార్టీల అభ్యర్థులు మాత్రం గెలుపుపై ఎవరి ధీమా వారే వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటి వరకు చేసిన ప్రచారం ఒక ఎత్తు కాగా, చివరి రెండు రోజుల్లోనే అభ్యర్థుల గెలుపు ఓటములపై ఒక అంచనా రానున్నది. గెలుపే లక్ష్యంగా అధికార, ప్రతిపక్షాల నేతలు రంగంలోకి దిగారు.




## రేపటినుంచి వాయులింగేశ్వరుడి బ్రహ్మోత్సవాలు

- భక్తకన్నప్ప ఆలయం వద్ద ఏర్పాట్లు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 8 పల్లె వెలుగు**
వాయులింగేశ్వరుడిగా పరమశివుడు కొలువైన శ్రీకాళహస్తి క్షేత్రంలో మంగళవారం నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. 14 రోజుల పాటు జరగనున్న ఈ వేడుకలకు ఈనెల 10వ తేదీన కన్నప్ప ధ్వజారోహణంతో శాస్త్రోక్తంగా అంకురార్పణ జరగనుంది. భక్తుడైన కన్నప్పకు తొలి పూజ అందుకునేలా ఇచ్చిన వరాన్ని ఈ క్షేత్రంలో నిర్వహించడం అనాదిగా వస్తోంది. 10న కన్నప్ప ధ్వజారోహణం, 11న స్వామివారి ధ్వజారోహణం, 15న మహాశివరాత్రి అనంతరం రాత్రి నందిసేవ, 16న ఉదయం రథోత్సవం, రాత్రి నారద పుష్కరణిలో తెప్పోత్సవం ముగియనున్నాయి.

## మట్టి మాఫియా బరితెగింపు

**పల్లె వెలుగు**
అమ్మచెరువు మిట్ట సమీపంలో మట్టి తవ్వకాలు. మండలంలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా రాత్రింబవళ్లు దర్జాగా మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటోంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నేతలు ఇసుక, మట్టిని భారీ స్థాయిలో దోచుకున్నారు. చెరువులో మట్టి తోలుకోవడానికి వైసీపీకి చెందిన ఒక ప్రజాప్రతినిధి రోజుకు రూ. 25వేలు తీసుకుని అనధికారికంగా అనుమతి ఇచ్చేవారని అప్పట్లో ఆరోపణలు వచ్చాయి.






- -మున్సిపాలిటీల్లో వేడెక్కిన రాజకీయాలు
- -ప్రధాన పార్టీల నేతలకు సవాల్
- -ఇంటింటికి మాంసం,బాస్మతి బియ్యం మద్యం సీసాలు


బల్దియా ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరుకుంది. మరికొన్ని గంటల్లో మైకులు మౌనం దాల్చానున్నాయి. సోమవారం సాయంత్రం 5 గంటల వరకు ప్రచార సమయం ఉండడంతో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో రాజకీయం వేడెక్కింది. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో 67 వార్డులు ఉండగా 283 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

పల్లె వెలుగు

సోమవారం 09-02-2026

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏపీ సీడ్స్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి

-వివాహానికి హాజరైన ధర్మవరం సుబ్బారెడ్డి



**పల్లె వెలుగు -డోన్**

డోన్ పట్టణంలోని న్యూ మధు ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన వివాహ వేడుక సోమనాథేశ్వర రెడ్డి, పల్లవి వివాహ మహోత్సవానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వధూవరులను అభినందించి, అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వివాహ బంధంతో ఒక్కటవుతున్న ఈ నూతన దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాటు స్థానిక కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కుటుంబ సభ్యులు మరియు మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ సమస్యలపై సమావేశం

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



ఏపీ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు డాక్టర్ గౌతమ్ రాజు పత్తికొండ పర్యటనకు వెళ్తూ నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో కొద్దిసేపు బస చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో సమావేశమై ఎస్సీ వర్గాలకు సంబంధించిన సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ సేవల అందుబాటుపై విస్తృతంగా చర్చించారు. ఎస్సీ వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకువస్తే తగిన చర్యలు తీసుకుంటామని డాక్టర్ గౌతమ్ రాజు తెలిపారు. ముఖ్యంగా విద్య, ఉపాధి, గృహాలు, సామాజిక భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రతినిధులు చేసిన వినతులను ఆయన శ్రద్ధగా వినిపించుకున్నారు. అవసరమైన చోట సంబంధిత శాఖలతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఎస్సీ సంక్షేమ సంఘం ప్రతినిధులు తమ సమస్యలకు స్పందన లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న, మల్లిఖార్జున రావు తదితరులు పాల్గొని డాక్టర్ గౌతమ్ రాజును పూల బొకేలతో ఘనంగా సన్మానించారు.

# చింతా సురేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనం

-ప్రజాసేవే ధ్యేయంగా పనిచేస్తున్న సురేష్ బాబు: కాపు బలిజ జేఏసీ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కో-ఆర్డినేటర్ చింతా సురేష్ బాబు జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలో ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. కాపు బలిజ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో జేఏసీ నాయకులు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అంకితభావం గల నాయకుడు: ఈ సందర్భంగా కాపు బలిజ జేఏసీ నాయకులు మురళి మోహన్ మాట్లాడుతూ.. చింతా సురేష్ బాబు నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం, జనసేన పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయన నిస్వార్థ సేవలు జిల్లాలోని యువతకు, కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం నాయకుల మధ్య సురేష్ బాబు కేక్ కట్ చేయగా, పూలమాలలు, శాలువాలతో ఆయనను ఘనంగా సత్కరించారు. శుభాకాంక్షల వెల్లువ: ప్రజాసేవలో సురేష్ బాబు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆ దేవుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని జేఏసీ నేతలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మధు కుమార్, ప్రసాద్, పవన్, చంద్రమౌళి, చలమయ్య, ఉలిందకొండ రవి, వేణు, చందు, రంగయ్య తదితరులు పాల్గొని సురేష్ బాబు సేవలను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.

# నంద్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు 'స్టాప్-వాష్ అండ్ గో' కార్యక్రమం





**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు నంద్యాల పోలీసులు వాహనాల డ్రైవర్లకు "స్టాప్ - వాష్ అండ్ గో" కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వాహనాలకు సంబంధించిన సరైన ధ్రువపత్రాలు, డ్రైవర్ల లైసెన్సులు, ఇన్సూరెన్స్ వంటి భద్రతా ప్రమాణాలను పరిశీలిస్తున్నారు. నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డ,ఆత్మకూరు, నంద్యాల, డోన్ సబ్ డివిజన్ లలోని నేషనల్ హైవేల లో లారీలు, ప్రవేట్ ట్రావెలింగ్ బస్సులు, ఆర్టీసి బస్సులు , కార్లు, మినీ వ్యాన్లు, లగేజీ బొలేరో వాహనాలను పోలీసులు ఆపి ఆ డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపిస్తున్నారు. వాహనాలను అతి వేగంతో నడపకూడదని, రాంగ్ రూట్ లో వెళ్ళకూడదని, పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకోకూడదనిన పోలీసు అధికారులు ఆయా వాహనాల డ్రైవర్లకు తెలియజేస్తున్నారు.

# బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా 'సింహగర్జన'

-విజయవాడలో ఈ నెల 22న బీసీవై పార్టీ భారీ బహిరంగ సభ

-కర్నూలులో పోస్టర్ ఆవిష్కరించిన పార్టీ శ్రేణులు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

దశాబ్దాలుగా ఓటు బ్యాంకు రాజకీయాలకు పరిమితమైన బడుగు, బలహీన వర్గాల రాజకీయ దశను మార్చేందుకు భారత చైతన్య యువజన పార్టీ (బీజ్) సమరశంఖం పూరించింది. 'బీసీల ఆత్మగౌరవం - రాజ్యాధికారమే లక్ష్యం' అన్న నినాదంతో ఈ నెల 22-02-2026న విజయవాడ వేదికగా 'బీసీ సింహగర్జన' పేరిట భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు వెల్లడించారు. ఆదివారం కర్నూలు జిల్లా కేంద్రంలో సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను నాయకులు ఘనంగా ఆవిష్కరించారు. ఐదు ప్రధాన అజెండాలతో గర్జన: పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ సారథ్యంలో రూపొందించిన ఐదు కీలక డిమాండ్లను ఈ సభ ద్వారా ప్రభుత్వం ముందు ఉంచనున్నారు. ఆ డిమాండ్లు ఇవే: 44 శాతం కోటా: చట్టసభల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం 44 శాతం రిజర్వేషన్లు కల్పించాలి. బీసీ రక్షణ చట్టం: ఎస్సీ, ఎస్టీ తరహాలోనే బీసీలపై దాడులను నిరోధించేందుకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలి. రాజధానిలో వాటా: అమరావతిలో బీసీ పారిశ్రామికవేత్తల అభివృద్ధి కోసం వెయ్యి ఎకరాల భూమిని కేటాయించాలి. ఆర్థిక ప్యాకేజీ: కులవృత్తులపై ఆధారపడిన వర్గాలకు ప్రత్యేక ఆర్థిక చేయూతనివ్వాలి. రాజకీయ సాధికారత: బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల ఐక్యతతో రాజ్యాధికారం సాధించాలి. ఓటు బ్యాంకుగా చూడటం ఆపాలి: అర్జున్ వాల్మీకి ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ అర్జున్ వాల్మీకి మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా, ప్రధాన పార్టీలు బీసీలను కేవలం ఎన్నికల వేళ ఓట్ల కోసమే వాడుకుంటున్నాయని మండిపడ్డారు. తెలంగాణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేయడం బడుగుల అస్తిత్వంపై జరిగిన దాడి అని



ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు చేసిన మోసాలను ఇకపై సహించేది లేదని, ప్రతి బీసీ బిడ్డ తన ఆత్మగౌరవం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. విజయవాడలోని నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న హైవే పక్కన జరిగే ఈ బహిరంగ సభకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలు లక్షలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ జిల్లా, రాష్ట్ర కమిటీ సభ్యులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏపీ షెడ్యూల్డ్ క్యాస్ట్ అంబేడ్కర్ యూత్ అసోసియేషన్ ఎన్నిక

**పల్లె వెలుగు శ్రీశైలం ప్రాజెక్ట్**

శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామంలోనీ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ భవనం నందు ఏపీ షెడ్యూల్డ్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో (ఆ సంస్థకు అనుబంధంగా) అంబేడ్కర్ యూత్ అసోసియేషన్ ను ఎన్నుకున్నారు. ఏపీ షెడ్యూల్డ్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రత్న ప్రదీప్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోన నాగరాజు, నంద్యాల జిల్లా అధ్యక్షులు వేశపోగు లక్ష్మయ్య, కార్యదర్శి జి. అర్జున రావు, శ్రీశైలం మండల ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎం. శ్రీనివాసరావు, అధ్యక్షుడు గొట్టిముక్కల ప్రకాష్, సెక్రటరీ ఎం. డేవిడ్, ట్రెజర్ డి. రాజేంద్ర ప్రసాద్, పలువురు దళిత నాయకుల ఆధ్వర్యంలో శ్రీశైలం మండలం డాక్టర్. బి.ఆర్. అంబేడ్కర్ యూత్ అసోసియేషన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. డాక్టర్. బి. ఆర్. అంబేడ్కర్ యూత్ అసోసియేషన్ (ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అనుబంధం) కమిటీ 1.గౌరవ అధ్యక్షులు: వేశపోగు. కమలాకర్.2. శ్రీశైలం మండల అధ్యక్షులు: తాళ్లూరి. ప్రసన్న బాబు 3. ఉప అధ్యక్షులు: నారి పవన్ కుమార్ 4. ప్రధాన కార్యదర్శి: ఆరెం. రాజు 5. ఉప కార్యదర్శి: యల్లమంటి. రాజ్ కుమార్.6. ట్రెజర్: పిల్లి.రాజేష్. ఆర్గనైజింగ్ సెక్రటరీ 1. జే.చిన్న రాజు 2. పి. రాము 3. చీ.రాజు 4. బి. ప్రవీణ్ ప్రచార కార్యదర్శులు 1. జే .చిన్నబాబు 2. చీ. నాగరాజు ఈ. సి. మెంబర్స్ 1. డి.రమేష్ 2.



పి. కిరణ్ 3. డి. వంశీ 4. ఏ. ప్రదీప్ 5. పి. రవిబాబు 6. ఎం. సునీల్ 7. డి. శ్రీనివాసరావు 8. ఎం. కిషోర్ 9. వై. సతీష్ 10. పి.కాశయ్య 11. బి.మహేష్

# కోవెలకుంట్ల సర్కిల్ పరిధిలోని కంపమల్ల గ్రామం నందు కార్డైన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహణ







-ప్రజల భద్రత, రక్షణను ప్రధాన లక్ష్యంగా తీసుకొని, నేరాలు అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా కార్డన్ & సెర్చ్ నిర్వహణ.

-అనుమానాస్పద ప్రదేశాల తనిఖీలు, వాహనాల పరిశీలన, నేరస్థుల కదలికలపై పర్యవేక్షణ, అక్రమ రవాణా నిరోధక చర్యలు.

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల జిల్లా వ్యాప్తంగా నేరాలను ముందస్తుగా అరికట్టి, ప్రజల్లో భద్రతా వాతావరణాన్ని బలపరచాలని,ప్రతి ప్రాంతంలో పోలీసుల సాన్నిధ్యం స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నేటి ఉదయం తెల్లవారుజామున కోయిలకుంట్ల సర్కిల్ పరిధిలోని కోయిలకుంట్ల, సంజమల, రేవనూరు పోలీస్ అధికారులు మరియు సర్కిల్ సిబ్బందితో కలిసి సమస్యాత్మకమైన కంపమల్ల గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు అనుమానాస్పద ప్రదేశాలు తనిఖీలు నిర్వహించడంతోపాటు రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇలలో సోదాలు నిర్వహించడం జరిగింది. అంతేకాక గ్రామస్తులతో సమావేశం నిర్వహించి సైబర్ భద్రత, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించడం జరిగింది మరియు చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు లేదా వాహనాలను గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు. అదేవిధంగా, ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పోలీసుల సహాయాన్ని పొందవచ్చని సూచించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు విభాగం సమన్వయంతో మరియు స్థానిక ప్రజల సహకారంతో ఈ కార్డన్ & సెర్చ్ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని,ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిరంతరంగా కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు.

పల్లె వెలుగు



# పవిత్ర రంజాన్ మాసంలో పుణ్యాలను మూట కట్టుకోండి







-అన్ని మాసాలలో కెల్లా పవిత్రమైన మాసం రంజాన మాసం

-జమాతుల్ ఉలేమా వయిమ్మ పౌండేషన్ ద్వర్యంలో రంజాన్ ధార్మక, సమాజసేవపై బహిరంగ సభ.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

పవిత్ర రంజాన్ మాసంలో పుణ్యాలను మూట కట్టుకోవాలని, అన్ని మాసాలలో కెల్లా పవిత్రమైన మాసం రంజాన్ మాసమని మత పెద్దలు, ఉలేమాలు బోధించారు. జమాతుల్ ఉలేమా వయిమ్మ పౌండేషన్ ట్రస్ట్ ఆద్వర్యంలో రంజాన్ ధార్మక, సమాజసేవపై నంద్యాల పట్టణ మున్సిపల్ టౌన్ హాల్ నందు భారీ బహిరంగ సభ జరిగింది. ఈ సభకు హైదరబాదుకు చెందిన హజరత్ మౌలానా గయాస్ అహ్మద్, సఫ బైతుల్ మాల్, బెంగళూరుకు చెందిన మాలానా హుమాయాన్ ఖాన్ సాహెబ్ రంజాన్ యొక్క పవిత్రత, రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాసాల వల్ల కలిగే లాభాలు అలాగే ప్రవక్త యొక్క నడవడిక, రంజాన్ మాసంలో ఆయన అనుసరించిన విధానాలు తదితర వాటిని విపులంగా వివరించారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసల వల్ల కలిగే లాభాలు అలాగే ఏ, ఏ సమయంలో అల్లాను ప్రార్థించాలి, ఎలా దువా నిర్వహించాలి, దువా వల్ల కలిగే ఫలితాలను వారు సవివరంగా వివరించారు. ప్రవక్త యొక్క జీవనశైలి నేటి మానవాళికి ఆదర్శమని, ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ నెలలో ఉపవాసాలు ఎలా ఉండాలి, అలాగే ఎటువంటి నియమాలు పాటించాలో తదితర వాటిని, వారు ప్రవక్త అనుసరించిన ఉదాహరణలతో సహా వివరించారు. తాము బాగుండడమే కాకుండా తమ పొరుగు వారికి కూడా సహాయం చేయాలన్న గుణం ప్రవక్త నుండి పలువురు ప్రవక్తలు ఆచరించారని, వాటిని ముస్లిం సమాజం ఆచరించాలని వారు పేర్కొన్నారు. సమాజసేవ కోసం చేయాల్సిన పనులు, వాటి అమలుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలకు సేవచేయడం అల్లాకు ఎంతో ప్రీతి పాత్రమని, సేవ చేయడం వల్ల మన పాపాలు కూడా క్షమించబడతాయని సెలవిచ్చారు. ఈ బహిరంగ సభలో నంద్యాల జిల్లా ఇమాముల, ఉలేమల సంఘం అధ్యక్షులు హజరత్ అబ్దుల్ హాదీ సయాద్ తో పాటు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, టిడిపి పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్, నేషనల్ విద్యాసంస్థల అధినేత ఇంతియాజ్ అహ్మద్, నంద్యాల ముస్లిం జేఏసీ నాయకులు అబులైస్,అబ్దుల్ సమద్, ట్రాఫిక్ సిఐ చాంద్ భాష, బిల్డర్ అబ్దుల్లాతో పాటు పలువురు ఉలేమాలు, హాఫీజ్ లు పాల్గొన్నారు. ఈ సభలో నంద్యాల జిల్లాతో పాటు 15 మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు, ముస్లిం ప్రజలు పాల్గొన్నారు. మహిళలు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జమాతుల్ ఉలేమా వయిమ్మ పౌండేషన్ నాయకులు మౌలానా హుస్సేన్ సాహెబ్ రషాది, మౌలానా ఇద్రిస్ సాహెబ్ లు పాల్గొని ట్రస్టు ఉద్దేశాలు, లక్షాలపై అవగాహన కల్పించడంతో పాటు వాటి కరపత్రాలను అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాఫిజ్ షరీఫ్ సాహెబ్, హాఫీజ్ కరీముల్లా సాహెబ్, హాఫీజ్ అబ్దుల్ వహీద్ సాహెబ్, హాఫీజ్ షబ్బీర్ సాహెబ్, ఖాజీ నూర్ అహ్మద్ సాహెబ్, బండి ఆత్మకూరు ఖాజీ షఫీఉల్లా నూరి, గవర్నమెంట్ ఖాజీ ముఫ్తీ షఫీఉల్లాసాబ్, హాఫీజ్ మహబూబ్ బాషా సాహెబ్, హాఫిజ్ షరీఫ్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 9న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

-అర్జీలు లో నమోదు చేసుకోవచ్చు.

-సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100

-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



ఈ నెల 9న (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్‌లో ద్వారా కూడా సమర్పించవచ్చన్నారు. అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు. అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

# అన్నదాననికి విరాళం అందజేసిన టీడీపీ సీనియర్ నాయకుడు తాటికొండ బుగ్గరాముడు



పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం వెలుగోడు మండల సమీపంలోని ఆత్మకూరు రోడ్డు నందు పిల్లకాల్వ సమీపంలోని శ్రీ సర్వేశ్వరలాయము నందు మహా శివరాత్రి సందర్భంగా పాదయాత్ర చేయుచున్న శివ భక్తులందరికి అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యాలయంలో రాష్ట్ర బేడా బుడగజంగాల అధికార ప్రతినిధి,నంద్యాల టౌన్ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు పాల్గొనడం జరిగింది.అనంతరం అన్నదాన కార్యక్రమానికి తన వంతుగా కమిటీ వారికి 5వేల రూపాయలు విరాళం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్డే నాగేంద్ర, హిమామ్ హుస్సేన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12 వ తేది దేశవ్యాప్త సమ్మెకు సిపిఐ సిపిఎం మద్దతు

-లేబర్ కోడ్స్ తిప్పికొడదాం.

-కార్మిక హక్కులను కాపాడుదాం.

-కార్పొరేట్లకు ఊడిగం. కార్మికులకు బానిసత్వం

- కేంద్రంపై వామపక్ష నేతల ఆగ్రహం






పల్లె వెలుగు నంద్యాల రూరల్.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల ఒత్తిడికి తలొగ్గి, కార్మిక వర్గాన్ని కట్టుబానిసలుగా మార్చేందుకు కుట్ర చేస్తోందని సిపిఐ, సిపిఎం నేతలు ధ్వజమెత్తారు. దేశ సంపదను దోచిపెడుతూ, శ్రమజీవుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సాయిబాబా నగర్‌లోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం. రమేష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్రిటిష్ కాలం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేసి, వాటిని కేవలం 4 కోడ్‌లుగా కుదించడం దుర్మార్గమని నేతలు విమర్శించారు. ఈ కొత్త కోడ్ల వల్ల 8 గంటల పని విధానం కనుమరుగై, 12 నుండి 13 గంటల పని భారం పడుతుందని, అదనపు పనికి వేతనం అడిగే హక్కు కూడా ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రోజుకు కేవలం రూ. 173గా నిర్ణయించడం కార్మికులను దగా చేయడమేనని, సమ్మె చేయాలంటే 60 రోజుల ముందే నోటీసు ఇవ్వాలన్న నిబంధన కార్మిక గొంతు నొక్కడమేనని మండిపడ్డారు. దేశంలోని ఓడరేవులు, రక్షణ, బ్యాంకింగ్ వంటి కీలక రంగాలను మోడీ ప్రభుత్వం అంబానీ, అదానీలకు ధారాదత్తం చేస్తోందని వారు విమర్శించారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా పని గంటలను 12 గంటలకు పెంచుతూ క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం కార్మిక వ్యతిరేక చర్య అని, దీనికి ప్రతిపక్ష వైసిపి కూడా వత్తాసు పలుకడం శోచనీయమని పేర్కొన్నారు.అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో 520 సంఘాలు పిలుపునిచ్చిన ఈ సమ్మెలో రైతులకు గిట్టుబాటు ధర, విద్యుత్, విత్తన సవరణ బిల్లుల రద్దు వంటి డిమాండ్ల కోసం ప్రతి ఒక్కరూ కదలాలని కోరారు. కార్మికులు, వ్యవసాయ కూలీలు, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ పోరాటాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శిఎస్. బాబా ఫక్రుద్దీన్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ. నాగరాజు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి.సుంకయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి. మురళీధర్ ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి నాగరాముడు.సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు భూముని శ్రీనివాసులు.జి. లక్ష్మీదేవి, సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు. ఆంధ్రప్రదేశ్ వ్యవసా కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్. జి. హరినాథ్. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శశిధర్ రెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

-నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :



కర్నూలు నగరపాలక సంస్థలో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు.ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎన్ఎండి ఫిరోజ్





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల నియోజకవర్గంలో మంత్రి ఫరూక్ తనయుడు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ ప్రజలకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు. ప్రజలు ఆపద సమయాల్లో అందించే మెడికల్ రీయబర్స్మెంట్ ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు ఈరోజు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు 54 మంది లబ్ధిదారులకు 29 లక్షల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ వ్యాప్తంగా 29 లక్షల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధ్యత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని తెలిపారు . కూటమి ప్రభుత్వం అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న లబ్ధిదారులకు ఆర్థికంగా ఆదుకునేందుకు సహాయ నిధిని అందిస్తున్నట్లు తెలిపారు . నంద్యాల టౌన్ , నంద్యాల మండలం మరియు గోస్పాడు మండల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు . ముఖ్యమంత్రి సహాయ నిధిని అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రులు నారా లోకేష్ , ఎన్ఎండి ఫరూక్ లతో పాటు ఫిరోజ్ , ఫయాజ్ లకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ



ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్ , గోస్పాడు మండల టిడిపి కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, కౌన్సిలర్లు కండే శ్యాం సుందర్ లాల్, జైనాభి, షేక్ మున్న మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితుడిని పరామర్శించిన టీడీపీ యువనేత మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి




పల్లె వెలుగు -డోన్
డోన్ మండలం, ధర్మవరం గ్రామానికి చెందిన ఆటో మల్లు నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆయన డోన్ పట్టణంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న ఆరోగ్య మల్టీస్పెషలిటీ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి ఈరోజు హాస్పిటల్‌ను సందర్శించి మల్లు పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న గౌతమ్ కుమార్ రెడ్డి, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. ఈ సందర్భంగా మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..ప్రమాదానికి గురైన మల్లు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. బాధితుడికి అవసరమైన అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రమాదంలో గాయపడ్డ ఆటోమల్లును పరామర్శించిన యువ నేత మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి.

## ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఈనెల 12న సార్వత్రిక సమ్మెకు సిద్ధం కండి.
పి. సుంకయ్య ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి.






పల్లె వెలుగు నంద్యాల రూరల్.
నంద్యాల పట్టణం ఎన్ టి సి రోడ్డు నందు ఏఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమన శ్రీనివాసులు డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నూతన ఆటో అడ్డాలో ఏఐటియుసి జెండాను జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య ఏఐటియుసి జిల్లా నాయకులు పి మురళీధర్ హాజరై జెండాను ఆవిష్కరించారు. అనంతరం సుంకయ్య మురళీధర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల వ్యతిరేకమైన 4 లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటోల పర్మిట్ల ను ప్రైవేటు వారి నుండి రద్దుచేసి ప్రభుత్వమే బ్రేక్ ఇన్స్పెక్టర్ ద్వారా పాత పద్ధతిలోనే కొనసాగించాలని ఈ సందర్భంగా కోరారు. ఆటో పర్మిట్ చేయడాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పడం వలన జిల్లా కేంద్రానికి ఇతర నియోజకవర్గ మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రానికి రావాలంటే అనేక ఇబ్బందులు ఉన్నాయని వంద కిలోమీటర్లు ఆటో ప్రయాణం చేసి ఎఫ్సీ చేయించుకోవాలంటే ఆర్థిక ఇబ్బందులు వస్తాయని ఇప్పటికే పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి ఆటో కార్మికుల కుటుంబాలు గడవక ఆటో కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఇది చాలదు అన్నట్టు కేంద్ర ప్రభుత్వం నూతన రోడ్డు రవాణా చట్టాన్ని ఏర్పాటు చేయడం వల్ల గొంతుకు ఉరితాడు వలె ఊపిరి ఆడేట్లు లేదని ఆగ్రహించారు. అందుకనే పాలకులతో తాడోపేడో తెలుసుకునేందుకు ఈనెల 12వ తేదీన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొని తమ హక్కులు సాధించుకోవాలని ఆటో కార్మికులందరికీ పిలుపునిచ్చారు. నాయకులుఆటో స్టాండ్ నాయకులు శ్రీనివాసులు మధు నారాయణ బండి శ్రీను వెంకటేశ్వర్లు అనేకమంది ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## పొలాల్లో కూలిపోయిన విమానం

ఫిబ్రవరి 8 (పల్లె వెలుగు)
కర్ణాటకలో ఆదివారం ఓ ప్రయివేటు శిక్షణా విమానం కుప్పకూలింది. విజయపుర జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో విమానం పొలాల్లో క్రాష్ ల్యాండ్ అయింది. ఈ ప్రమాదంలో కెప్టెన్, ట్రైనీ పైలట్ గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే, రెడ్ బర్డ్ ఏవియేషన్‌కు చెందిన తేలికపాటి శిక్షణా విమానం కలబురగి నుంచి బెలగావికి బయలుదేరింది. మార్గమధ్యలో విజయపుర జిల్లా పరిధిలోని మంగళూరు సమీపంలోకి రాగానే ఇంజిన్‌లో సమస్య తలెత్తింది. దీంతో పైలట్లు విమానాన్ని పొలాల్లో అత్యవసరంగా దించే ప్రయత్నం చేయగా, అది అదుపుతప్పి కూలిపోయింది.



# రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు 202627 బడ్జెట్‌లో 8000 కోట్లు కేటాయించాలి

-పంట కాలువల నిర్మాణానికి 1,250 కోట్లు వెచ్చించి 5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలి.
-సీమ ప్రాజెక్టులపై వివక్ష వద్దు.
-బొజ్జా దశరథరామిరెడ్డి డిమాండ్.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.
రాయలసీమ వ్యవసాయాభివృద్ధికి కీలకమైన ఎస్సార్ బీసీ, తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా వంటి సాగునీటి ప్రాజెక్టులు నాలుగు దశాబ్దాలు గడిచినా ఇప్పటికీ పూర్తికాకపోవడం దురదృష్టకరమని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యవసాయ యోగ్యమైన భూమిలో 42 శాతం రాయలసీమలో ఉన్నప్పటికీ, సాగునీటి నిధుల కేటాయింపుల్లో తీవ్ర అసమతుల్యత కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో బొజ్జా మాట్లాడుతూ..ప్రభుత్వ అంచనాల ప్రకారం రాయలసీమలో ఉన్న పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, ప్రాజెక్టుల ఆధునీకరణకు సుమారు 60,000 కోట్ల రూపాయల నిధులు అవసరం ఉందని ఆయన తెలిపారు. అయితే గత పది సంవత్సరాల్లో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు సగటున ప్రతి సంవత్సరం ఖర్చు పెట్టిందని , కేవలం 1,508 కోట్ల రూపాయలు మాత్రమే అని వెల్లడించారు. ఈ విధంగానే నిధులు కేటాయిస్తే, ప్రాజెక్టు నిర్మాణ వ్యయాలు పెరగవు అని ఊహించినా కూడా రాయలసీమ ప్రాజెక్టులు పూర్తి కావడానికి ఇంకా 40 సంవత్సరాలు పట్టే పరిస్థితి ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో 2026-27 బడ్జెట్‌లో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు కనీసం 8,000 కోట్లు కేటాయించి, ఒకే సంవత్సరంలో 5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా డిస్ట్రిబ్యూటరీలు, పంట కాలువల నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందుకోసం ప్రత్యేకంగా 1,250 కోట్లు పంట కాలువల నిర్మాణానికి కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే గుండ్రేవుల, వేదవతి, ఆర్ డి ఎస్ నిర్మాణాలకు, పి ఏ బి ఆర్, హంద్రీనీవా, గాలేరునగరి, తెలుగుగంగ, ప్రాజెక్టుల్లో ఉన్న పెండింగ్ పనులు పూర్తి చేయడానికి, గోరుకల్లు, అలుగనూరు, అన్నమయ్య ప్రాజెక్టుల మరమ్మతులకు, ఎస్సార్ బీసీ కాలువలో 22,000 క్యూసెక్కుల సామర్థ్యంతో నీటిని తరలించి గోరకల్లు రిజర్వాయర్ కు తీసుకోవడానికి ఉన్న అడ్డంకులు తొలగించడానికి కలిపి సుమారు 6,750 కోట్ల రూపాయలు కేటాయించాలని కోరారు. రాయలసీమ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయడానికి, ప్రాజెక్టుల ఆధునీకరణకు, అలాగే చెరువుల పునరుద్ధరణకు ప్రత్యేక నిధులు కేటాయించి చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టులను 3 లేదా 4 సంవత్సరాలలో పూర్తి చేయడానికి ఎస్ పి వి ఏర్పాటు చేసి, టైమ్‌బౌండ్ కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల సంక్షేమం కోసం కలిసి పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, రెండు రాష్ట్రాలకు ప్రయోజనకరమైన గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు. అలాగే రాయలసీమ, తెలంగాణ, కోస్తా ప్రాంతాలకు కీలకమైన శ్రీశైలం ప్రాజెక్టు పూడికతో జీవితకాలం తగ్గిపోకుండా ఉండేందుకు, శ్రీశైలం రక్షణకు అవసరమైన సిద్ధేశ్వరం అలుగు నిర్మాణాన్ని తెలంగాణ ముఖ్యమంత్రిని ఒప్పించి చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.రాయలసీమ సాగునీటి సమస్య పరిష్కారం కేవలం ఒక ప్రాంతానికి సంబంధించిన అంశం కాదని, ఇది రాష్ట్ర వ్యవసాయ భద్రత, త్రాగునీటి భద్రత, ప్రాంతీయ సమతుల్యత, సమగ్ర అభివృద్ధితో నేరుగా ముడిపడి ఉన్న కీలక అంశమని బొజ్జా దశరథరామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, నంది రైతు సమాఖ్య అధ్యక్షులు బెక్కం రామసుబ్బారెడ్డి, న్యాయవాది అసదుల్లా, భాస్కర్ రెడ్డి, జానో జాగో మహబూబ్ భాష, బిజ్జల క్రిష్ణమోహన్ రెడ్డి, రాఘవేంద్ర గౌడ్, పట్నం రాముడు, మహమ్మద్ ఫర్వేజ్, నిట్టూరు సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలోని రౌడీషీటర్లకు,నేరచరిత్ర కలిగిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీసు అధికారులు

-నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి
-చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.





పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.
నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

# బీసీలకు తక్షణమే రక్షణ చట్టం తీసుకురావాలి -జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నరసింహారావు



-బీసీలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు చట్టం తప్పనిసరి



కలసపాడు ఫిబ్రవరి 8 (పల్లె వెలుగు)
రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నరసింహారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడిచినా బీసీల జీవన పరిస్థితులు ఇప్పటికీ మెరుగుపడలేదన్నారు. రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బీసీలకు కల్పించిన హక్కులు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలుకాలేదన్నారు. అందుకే జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రవ్యాప్తంగా పోరాట బాటలో పయనిస్తూ బీసీ హక్కుల సాధనకు ఉద్యమం కొనసాగిస్తోందని తెలిపారు. దానిలో భాగంగా బద్వేలు నియోజకవర్గంలో మండల, గ్రామ స్థాయి నుంచి సంఘాన్ని పూర్తిస్థాయిలో నిర్మించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీలకు రక్షణ చట్టం తీసుకొస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అలాగే గత ప్రభుత్వంలో 34 శాతంగా ఉన్న బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించారని, అధికారంలోకి వచ్చిన తరువాత మళ్లీ 34 శాతానికి పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. అయితే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి దాదాపు ఒకటిన్నర సంవత్సరం గడిచినా ఈ హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం అడుగు ముందుకు వేయలేదని విమర్శించారు. బీసీల ఆశలు అడియాసలయ్యాయని పేర్కొన్నారు. వెంటనే బీసీ రక్షణ చట్టాన్ని అమలు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం పక్షాన డిమాండ్ చేస్తున్నామని స్పష్టం చేశారు. కనిగిరి నియోజకవర్గంలో, గుంటూరు జిల్లాలో బీసీలపై జరిగిన దాడులను ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు. గుంటూరు జిల్లాలో ఓ రజక సోదరుడు ఆటో నడుపుతుండగా ఆధిపత్య వర్గానికి చెందిన వ్యక్తి మోటార్ సైకిల్ తగిలిందనే కారణంతో అతని బట్టలు ఊడదీసి విద్యుత్ స్తంభానికి కట్టేసి హింసించారని తెలిపారు. ఇటువంటి ఘటనలు బీసీల భద్రతపై తీవ్రమైన ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఇప్పటివరకు ఏ రాజకీయ పార్టీ అయినా బీసీలకు న్యాయం చేస్తుందనే ఆశతో ఎదురు చూశామని, కానీ ఆ ఆశలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మాన్యశ్రీ కన్సీరామ్ ఆలోచన విధానంతో పోరాట బాటలో ముందుకు వెళ్తేనే బీసీలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీలపై, బీసీ మహిళలపై, బీసీ విద్యార్థులపై జరుగుతున్న దాడులను అరికట్టాలంటే బీసీ రక్షణ చట్టం తప్పనిసరిగా తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రణాళికలో బీసీ కులగణన చేపట్టి, ఆ తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమీరు చేతివృత్తులు, కులవృత్తులు, సేవా వృత్తుల ద్వారా సమాజానికి సంపద సృష్టించినప్పటికీ విద్యకు దూరమై వెనుకబాటుకు గురయ్యారని తెలిపారు. బీసీ విద్యార్థుల కోసం హాస్టల్ మెస్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. బీసీలకు న్యాయం జరిగే వరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్వతంత్ర పోరాటాన్ని కొనసాగిస్తుందని రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నరసింహారావు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బి రమణయ్య, డి బాల గురయ్యా, బి పెద్ద బాలసిందయ్య, జె సింగరయ్య, జి వెంకటేశ్వర్లు, బి గురవయ్య, బి వెంకటసుబ్బయ్య, ఎల్ బాలరాజు, (బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు ), బి బాల పేరయ్య, (వన సంరక్షణ ప్రెసిడెంట్ ), సిహెచ్ రామచంద్రయ్య, మాజీ సర్పంచ్ వి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాస్ పుస్తకాలపై రాజముద్ర హర్షనీయం

**-తప్పులకు తావు లేకుండా పాస్‌పుస్తకాలు**

**-బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ చిదానందప్ప**





**హోళగుంద పల్లె వెలుగు ఫిబ్రవరి 08**

రైతులకు ప్రభుత్వ రాజముద్ర ముద్రించిన భూ యాజమాన్య హక్కు పత్రాలు అందజేయడం వర్షనీయమని బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ చిదానందప్ప అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రైతులకు చేసిందేమి లేకపోయినా.. ప్రచార ఆర్భాటా లతో రైతులకిచ్చే పాస్ పుస్తకా లపై అత్యుత్సాహంతో జగన్ బొమ్మతో ముద్రించి కోట్లాది రూపాయల నిధులు దుర్వినియోగం చేశారు. రైతు పొందే హక్కు పత్రాలపై జగనన్న భూరక్ష పథకం కింద అంటూ ముద్రించి మరీ పంపిణీ చేశారు. అయితే కూటమి ప్రభుత్వం వాటికి చెక్ పెడుతూ పాత విధానం ప్రకారమే రాజముద్రతో పాస్ పుస్తకాలు ముద్రించి అందించింది. ఆగస్టు నాటికి రాష్ట్రంలో రైతులందరికి తొలి విడతగా 21.86 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలు ప్రభుత్వ రాజముద్రతో అందించాలని సీఎం చంద్రబాబు ఇటీవల జరిగిన ఉన్నతాధికారుల సమావేశంలో నిర్ణయించారు. జిల్లాలో మ్యుటేషన్లు పూర్తయిన భూములకు సంబంధించి ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన 22,670 పట్టాదారు పుస్తకాలు చేరుకున్నాయి.తప్పులకు తావు లేకుండా ఎల్‌పీఎంలు, అన్ని వివరాలతో పాస్‌పుస్తకాలు ఆకర్షణీయంగా తీర్చిదిద్దారని అన్నారు.

# రెండు లక్షల వెదురు పట్టివేత

**-బొలెరో వాహనం సీజ్**



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 8:**

అటవీ ప్రాంతం నుండి అక్రమంగా తరలిస్తున్న వెదురు కర్రల బొలెరో వాహనాన్ని పట్టుకున్నామని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝూ ఆదివారం సాయంత్రం తెలిపారు. అందిన సమాచారం మేరకు డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్ మీనా ఆదేశాల మేరకు ఎఫ్ఆర్ఓ,బండి ఆత్మకూరు రేంజి మొబైల్ పార్టీ సిబ్బంది గస్తీని నిర్వహిస్తుండగా బండి ఆత్మకూరు రేంజ్ లోని నారాయణపురం గ్రామం నుండి ఒక బొలెరో వాహనం వెదురు కర్రలను లోడ్ చేసుకొని వెళుతుందని సమాచారంతో రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝు, మొబైల్ పార్టీ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రత్న ప్రభావతి,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నాగేంద్రయ్య తోపాటు మొబైల్ పార్టీ ప్రొటెక్షన్ వాచర్లతో కలిసి బొలెరో వాహనాన్ని వెంబడించడం జరిగింది. అన్నారు. ఆ వాహనం నారాయణపురం గ్రామం నుండి పరమటూరు రస్తా వైపు వెళుతుంటే వాహనాన్ని వెంబడించి కొత్తకోట హైవే జంక్షన్ వద్ద తెల్లవారుజామున పట్టుకోవడం జరిగిందని అన్నారు. అందులో ముద్దాయిలు డ్రైవర్ తో పాటు మరో వ్యక్తి వాహనాన్ని వదిలి పారిపోయారని అన్నారు. సిబ్బందితో సహా తాము అక్కడికి వెళ్లి వాహనాన్ని స్వాధీనం చేసుకొని డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్టు డైరెక్టర్ నంద్యాల వారి ఆఫీసుకు తరలించడం జరిగిందని అన్నారు. అందులో వెదురు కర్రల విలువ సుమారు రెండు లక్షల రూపాయలు విలువ చేస్తాయని అంచనావేశామని అన్నారు. బొలెరో వాహనం నంబరు ఏపీ 39 యు వి 47 61 కాగా అది గాజుల పల్లెకు సంబంధించిన వాహనంగా గుర్తించామని అన్నారు.ముద్దాయిలు ఆంజనేయపురం కొట్టాలకు సంబంధించిన వారని తమ విచారణలో తేలిందని అన్నారు. అటవీ సంపదను కొల్లగొట్టే ప్రయత్నాలు చేస్తే వారిపై పీడియా కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపిస్తామని హెచ్చరించారు. వారికి కచ్చితంగా ఆరు నెలల కఠిన కారగారశిక్షతో పాటు జరిమానా కూడా విధించడం జరుగుతుందని అన్నారు. రిజర్వ్ ఫారెస్ట్ లోకి ఎవరైనా అక్రమంగా ప్రవేశించి వెదురులను గాని,కలపను గాని,నరికి అక్రమంగా తరలించిన ఎడల అటువంటి వ్యక్తులను ఉపేక్షించమని పేర్కొన్నారు. అటవీ చట్టాల ప్రకారం వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవడంలో వెనకాడబోమని అన్నారు. వన్యప్రాణులకు సంబంధించి ఎవరైనా ఉచ్చులు వేసిన, వాటిని చంపిన, వాటి మాంసాన్ని విక్రయించిన కొనుగోలు చేసిన అటువంటి వారిపై అటవీ చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు విధిస్తామని పేర్కొన్నారు. అటవీ సంపద పరిరక్షణ విషయంలో ఎవరైనా సమాచారం అందజేస్తే అటువంటి వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని వారికి తగిన పారితోషికం అందజేస్తామని రేంజర్ పేర్కొన్నారు. సమాచారం అందజేసే వ్యక్తులు 9885509574 నెంబర్ గల చరవాణి కి ఫోన్ చేయాలని రేంజర్ నాసిర్ జా వివరించారు.

# నంద్యాల నయా ఈద్గా దారుల్ ఉలూమ్ తాయిబా 37 వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణం నందమూరి నగర్ వెళ్లే దారిలోని నయా ఈద్గా దారుల్ ఉలూం తయ్యిబా మదరసా నందు, 07 మంది విద్యార్థులు ఖురాన్ కంఠస్థం పూర్తి చేసి హాఫిజ్ మరియు అలీమ్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం మరియు మదరస 37 వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. దారుల్ ఉలూమ్ తోయిబా మాదారస ప్రిన్సిపల్ ముఫ్తీ రఫీ సాహెబ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఇమాముల సంఘం అధ్యక్షులు అంజాద్ బాషా సిద్ధికి మరియు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఇస్లామియా ధార్మిక పండితులు తెలంగాణకు చెందిన హాజరత్ ముఫ్తీ సిద్ధి అహ్మద్ సాహెబ్ ఆంధ్రకు చెందిన మౌలానా రషీద్ అహ్మద్ సాహెబ్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాదారస నందు పవిత్ర ఖురాన్ కంఠస్థం పూర్తి చేసిన ఏడు మంది విద్యార్థులను మరియు అలీం కోర్సు పూర్తిచేసిన విద్యార్థులను అభినందించారు కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు మరియు ఖురాన్ కంఠస్థం చేసిన విద్యార్థులకు ఎన్ఎండి ఫిరోజ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ నేటి సమాజంలో నైతిక విలువల పతనాన్ని అడ్డుకోవడంలో మదరసాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు ధార్మిక ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంతోపాటు విద్యార్థులను క్రమశిక్షణ కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే నదరసాల ప్రధాన ఉద్దేశం అని అన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుపై దాడి అంటే ప్రజాస్వామ్యంపై దాడే

**ఎరువుల అక్రమాలు బయటపెట్టినందుకు విలేకరిపై టీడీపీ నేతల దౌర్జన్యం.**

**మీడియా గొంతు నొక్కే ప్రయత్నాలను సహించం : సీపీఐ.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండల కేంద్రంలో విధి నిర్వహణలో ఉన్న'టుడే టీవీ'జర్నలిస్టు ఎం.ఆంజనేయులుపై టీడీపీ మండల అధ్యక్షుడు నాగకృష్ణారెడ్డి,ఆయన అనుచరులు భౌతిక దాడికి పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచిన చర్యగా సీపీఐ నంద్యాల జిల్లా నాయకులు తీవ్రంగా ఖండించారు.పరమటూరు సహకార సంఘంలో ఎరువుల పంపిణీలో జరిగిన అక్రమాలను ప్రజల ముందుకు తీసుకువచ్చినందుకే కక్షగట్టి అధికారుల విచారణ పేరుతో పిలిపించి మరీ దాడి చేయడం పాలక దౌర్జన్యానికి నిదర్శనమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు,సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ మండిపడ్డారు.నిజం రాసిన జర్నలిస్టును కొట్టడం కాదు. తప్పుంటే చట్టపరమైన మార్గంలో ఎదుర్కోవాలని హితవు పలికారు.మీడియాను భయపెట్టడం ద్వారా అక్రమాలను దాచిపెట్టాలనే ప్రయత్నాలు ఇక సాగవని వారు హెచ్చరించారు. ప్రజలకు నిజాలు తెలియజేయాల్సిన జర్నలిస్టులపై దాడులు జరగడం ప్రజాస్వామ్య వ్యవస్థనే ప్రమాదంలోకి నెట్టుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు రక్షణ లేకపోతే ప్రజల గొంతు మూగబోతుందన్నారు. దాడిలో గాయపడి నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్టు ఆంజనేయులుకు మెరుగైన వైద్యం అందించాలని,దాడికి పాల్పడిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను డిమాండ్ చేశారు. జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. మీడియా స్వేచ్ఛపై దాడులు కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు దిగుతామని సీపీఐ స్పష్టం చేసింది.



# ఇరుములతో శ్రీశైలానికి బయలుదేరిన శివస్వాములు







**హోళగుంద పల్లె వెలుగు ఫిబ్రవరి 08**

శ్రీశైలంకు పాదయాత్రగా శివ స్వాములు ఆదివారం బయలుదేరారు. మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో శ్రీ పోతులింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీ పరమేశ్వర స్వామి ఆలయంలో గురు స్వామి సురేష్ శాస్త్రి ఆధ్వర్యంలో శివ స్వాములు ఉదయం స్వామి వారికి అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో స్వాములు ఇరుముడులు కట్టుకుని శ్రీశైలంకు యాత్రగా బయలుదేరి వెళ్లారు. గురుస్వామి సురేష్ శాస్త్రి ఆధ్వర్యంలో 37మంది బయలుదేరారు.గురుస్వాములు ఇరుముడులు కట్టి పూజలు చేయగా, మహిళల మంగళ హారతులు, శరణుఘోషల మధ్య స్వాములు పాదయాత్రకు తరలివెళ్లారు. 41 రోజులపాటు కఠిన నియమాలతో మాలధారణ చేసి ఇరుముడులు కట్టుకొని శ్రీశైలంలో సమర్పించడం తో స్వాముల జన్మకు సార్థకత ఏర్పడుతుందని గురు స్వామి సురేష్ శాస్త్రి తెలిపారు.

# రహదారి విస్తరణలో గుర్తించబడని ఆస్తిదారులు ముందుకు రావాలి



**-నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**-ఎన్‌హెచ్-340సి రహదారి విస్తరణ వేగవంతం**

**-యాజమాన్య పత్రాలతో నగరపాలక సంస్థను సంప్రదించాలి**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్:**

కర్నూలు నగరంలోని శ్రీ దామోదరం సంజీవయ్య సర్కిల్ నుండి ఎస్ఎస్ గార్డెన్స్ వరకు జాతీయ రహదారి340సి విస్తరణ పనులలో భాగంగా కొన్ని ఆస్తుల యాజమాన్యం గుర్తించబడని పరిస్థితి ఉన్నందున సంబంధిత యజమానులు లేదా వారి చట్టబద్ధ వారసులు నగరపాలక సంస్థను సంప్రదించాలని కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రహదారిని 100 అడుగుల వెడల్పుతో అభివృద్ధి చేయనున్న నేపథ్యంలో ప్రభావిత ఆస్తులకు బదిలీ చేయగల అభివృద్ధి హక్కులు (టిడిఆర్‌లు) మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ప్రభావిత ఆస్తిదారులు అవసరమైన పత్రాలతో ముందుకు రావాలని సూచించారు. విస్తరణలో ప్రభావితమైన కొన్ని ఆస్తుల యాజమాన్య వివరాలు పూర్తిగా లభించకపోవడంతో, సంబంధిత యజమానులు లేదా వారసులు తమ టైటిల్ డీడ్లు, ఇతర పత్రాలతో నగరపాలక సంస్థ కార్యాలయాన్ని సంప్రదించవలసిందిగా కోరారు. ఇంకా సమ్మతి పత్రాలు సమర్పించని ఆస్తిదారులు వెంటనే వాటిని అందజేయాలని సూచించారు. ఇప్పటికే సమ్మతి ఇచ్చిన వారు విధి విధానాల ప్రకారం గిఫ్ట్ డీడ్ నమోదు పూర్తి చేసుకుని అనంతరం టిడిఆర్ బాండ్లను పొందవలసిందిగా పేర్కొన్నారు. నిర్దేశిత గడువులోగా క్లెయిమ్‌లు లేదా అవసరమైన పత్రాలు అందనియెడల నియమ నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టబడతాయని స్పష్టం కమిషనర్ చేశారు. యాజమాన్యం గుర్తించబడని ప్రభావిత భూములు /ప్లాట్లు: జోహరాపురం గ్రామం సర్వే నం.109 లోని ప్లాట్ నంబర్లు 19, 26, 27, 28, 30, 31, 32, 109, 110, 111, 112, 113, 114, 148, 149, 150, 151, 152; సర్వే నం.114 లోని ఖాళీ స్థలం; సర్వే నం.100 లోని ప్లాట్ నంబర్లు 9, 10; సర్వే నం.106/1, 106/2 లోని ఖాళీ స్థలం; సర్వే నం.117 లోని ఖాళీ స్థలం; సర్వే నం.135 లోని ప్లాట్ నంబర్లు 53, 54, 55, 56. కల్లూరు గ్రామం సర్వే నం.663/బి, 669/బి లోని ప్లాట్ నంబర్లు 1, 5, 31; సర్వే నం.660/సి లోని ప్లాట్ నంబర్లు 11, 12, 26, 27, 36, 42; సర్వే నం.664/బి లోని ప్లాట్ నంబర్లు 1, 2, 3, 4, 26, 29; సర్వే నం.663/ఎ లోని ప్లాట్ నంబర్లు 168, 176; సర్వే నం.661/బి లోని ప్లాట్ నంబర్లు 1, 2, 3, 4, 5.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
సోమవారం 09-02-2026

# గ్రామ దేవత అంకాలమ్మ సన్నిధిలో చండీ హోమ యాగం





దొర్నిపాడు ఫిబ్రవరి 8 పల్లె వెలుగు న్యూస్

మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో కొలువుదీరి, కొలిచేవారికి కొంగుబంగారంగా భక్తుల కోరికలు తీర్చే గ్రామ దేవత అంకాలమ్మ దేవత సన్నిధిలో పురోహితులు దోర్నాల శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో ఆదివారం చండీ హోమయాగం చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వెలసిన అమ్మవారి సన్నిధిలో చాలాకాలంగాఎలాంటి పుణ్యకార్యాలు, హోమాలు నిర్వహించకపోవడంతో గ్రామంలో ధన,ధాన్యాలు ,ప్రజల మనశ్శాంతి కోల్పోయి అరిష్టాలు జరుగుతుండడంతో చండీ హోమంనిర్వహిస్తున్నామన్నారు, ఈ హోమంలో పాల్గొన్న వారికి అమ్మవారి అనుగ్రహం కలగడంతో పాటు చిన్న పిల్లలకు బాలా రిష్ట బాల గ్రహ దోషాలు తొలగిపోతాయన్నారు , ఏదైనా కార్యార్థమై పోయేవారికి విజయం సిద్ధిస్తుందని ఆయన అన్నారు, అదే కాకుండా గ్రామం సుభిక్షంగా పాడిపంటలతో ధన ధాన్యాలతో అష్టైశ్వర్యాలతో ప్రజలు ఉంటారని ఆయన అన్నారు, హోమంలోపాల్గొన్న ప్రతి ఒక్కరికి అమ్మవారి కరుణా కటాక్షం ఉంటుందని, ఆమె సత్యదేవతన్నారు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని హోమాన్ని విజయవంతం చేశారన్నారు,కార్యక్రమం అనంతరం పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసి నట్లు ఆయన తెలిపారు.

# నంద్యాల పట్టణ కేంద్రంలో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు



పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

12 మంది మైనర్లకు కౌన్సిలింగ్ 60,000/- జరిమాన.రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా ప్రజల రక్షణ కోసమని గుర్తించాలి.నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చాంద్ భాష. రహదారి ప్రమాదాలను నివారించడమే లక్ష్యంతో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చాంద్ బాషా ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు పట్టణ కేంద్రంలో మైనర్లు వాహనాలు నడపడం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా 12 మంది మైనర్లు చట్టవిరుద్ధంగా టూ వీలర్ వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి, ఒక్కొక్కరికి 5,000/- రూపాయల చొప్పున 60,000/- జరిమాన విధించడంతో పాటు వారిని తల్లిదండ్రులు, సంరక్షకులను స్టేషన్ వద్దకు పిలిపించి రహదారి భద్రత, మైనర్ల వాహన నడపడం వల్ల కలిగే చట్టపరమైన పరిణామాలు మరియు బాధ్యతగల పర్యవేక్షణ అవసరంపై అవగాహన కల్పించారు. మరియు మైనర్లకు ట్రాఫిక్ నియమాలు మరియు సురక్షిత డ్రైవింగ్ పద్ధతులపై ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిరంతరం జరుగుతూ ఉంటాయి అని తెలిపారు. కావున ప్రజలు తప్పనిసరిగా రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలు చేరాలని కోరుకోవడం తోపాటు ఇవన్నీ ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా రక్షణ కోసమేనని గుర్తించి పోలీసులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# వీరభద్ర స్వామి ఆలయ వార్షికోత్సవం





పల్లె వెలుగు నంద్యాల.

నంద్యాల జిల్లా నంద్యాల పట్టణం బైరుమల వీధిలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ పురోహితులు సాంబయ్య స్వామి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఉదయం సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం స్వామి అమ్మవార్లకు పంచామృత అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. తర్వాత స్వామి అమ్మవార్లను పురవీధుల గుండా గ్రామోత్సవంగా ఊరేగింపుగా తీసుకువెళ్లగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దర్శనం చేసుకున్నారు. ఈ గ్రామోత్సవం కన్నుల పండుగగా నిలిచింది. గ్రామోత్సవంలో వీరశైవులు ప్రదర్శించిన నందికోలా సేవ, ఖడ్గోచ్చారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు జయజయధ్వానాలతో స్వామిని స్మరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నటరాజ్, ప్రసూన, ఉప తహసీల్దార్ రవీంద్ర ప్రసాద్, మల్లికార్జున, నాగరాజు, శ్రీనివాసులు, నాగేంద్రప్ప, వీరభద్రప్ప తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వీరసేవ సంక్షేమ సమాజం అధ్యక్షుడు నాగరాజును నిర్వాహకులు అభినందించారు.

# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి





పల్లె వెలుగు బేతంచెర్ల ప్రతినిధి( ఫిబ్రవరి 8):-

సమ్మె పోస్టర్లను విడుదల చేసిన రైతు సంఘం, కార్మిక సంఘం, సిఐటియు నాయకులు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, 44 కార్మిక చట్టాలను అమలు చెయ్యాలని, మహాత్మా గాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం యధావిధిగా అమలు చేసి 200రోజులు పని కల్పించి, 600 రూపాయలు కూలి వేతనం ఇవ్వాలని,జి.రాం.జీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, ఎరువుల ధరలను తగ్గించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని,వడ్డీ లేకుండా బ్యాంకులలో రుణాలు ఇవ్వాలని కోరుతూ దేశవ్యాప్తంగా యావత్ కార్మిక వర్గం చేపట్టే ఫిబ్రవరి 12న జాతీయ సమ్మెలో కలిసి ఐక్యంగా పాల్గొంటున్నామని తెలియజేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మధుశేఖర్, సిఐటియు మండల నాయకులు రహంతుల్లా, మల్లికార్జున, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామ్మోహన్, రైతు సంఘం గౌరవ అధ్యక్షులు వెంకటకృష్ణారెడ్డి లు ఆర్.ఎస్ రంగాపురం లోని ముఖద్వారం దగ్గర సమ్మె పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు 10 లక్షల కోట్లకు పైగా రాయితీలను ఇచ్చి పేద ప్రజలకు అందించాల్సిన సంక్షేమ పథకాలను పూర్తిగా విస్మరించిందని ముఖ్యంగా బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదింపు చేసి పరిశ్రమల యాజమనులకు కార్మికులను బానిసలుగా చేసే విధంగా నాలుగు లేబర్ కోడ్ లు ఉన్నాయని వాటి వలన కార్మికులకు ఎలాంటి ఉపయోగం లేదని ముఖ్యంగా సమ్మె చేసే హక్కు కోల్పోవడం జరుగుతుందని యాజమనూలు ఇచ్చింది తీసుకోవాలి అదనంగా పని గంటలు పెంచేలా వేతనాలను యాజమానులకు నచ్చే రీతిలో ఇచ్చే పద్ధతిని అవలంబిస్తుందన్నారు. యాజమాన్లకు నచ్చకపోతే కార్మికులను ఉద్యోగం నుండి తొలగించవచ్చని కార్మిక శాఖ కూడా ఏమి చేయలేదని వారికి ఎలాంటి అధికారాలు లేకుండా చేసిందని కార్మికులను రోబోలుగా చిత్రికరించే ప్రయత్నం చేస్తుందని, ప్రపంచ దేశాలు సైతం ఎనిమిది గంటల పని విధానాన్ని అనుసరిస్తుంటే మన దేశంలోని కార్మికులు మాత్రం 12 గంటలు పాటు పనిచేయాలని చట్టాన్ని తీసుకురావడం చాలా దుర్మార్గమన్నారు. ఈ చట్టం ద్వారా కార్మికులు మరింతగా నష్టపోయి జీవచ్ఛవాలుగా మిగిలే అవకాశం ఉందని అన్నారు.మహాత్మా గాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం యధావిధిగా అమలు చేసి 200రోజులు పని కల్పించి, 600 రూపాయలు కూలి వేతనం ఇవ్వాలని, వి బి జి రాంజీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, ఎరువుల ధరలను తగ్గించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని,వడ్డీ లేకుండా బ్యాంకులలో రుణాలు ఇవ్వాలని దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో కౌలు రైతులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, యావత్ కార్మిక వర్గం అంతా పాల్గొని కేంద్రం మెడలు వంచి కార్మిక వర్గం సత్తా చూపించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మన్న, బ్రహ్మయ్య, మహేష్, లక్ష్మన్న, పెద్దయ్య, నాగ ఎల్లయ్య లు పాల్గొన్నారు.

# జర్నలిస్టుపై జరిగిన దాడిని ఖండించిన సిపిఐ ఏపీడబ్ల్యూజే






బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 8:

ఏపీ టుడే మీడియా రిపోర్టర్ ఆంజనేయులుపై జరిగిన దాడిని జిల్లా సిపిఐ పార్టీ నాయకులు ఖండించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ, ఎరువుల పంపిణీ విషయంలో ఆంజనేయులు కథనాన్ని ప్రచురిస్తే విచారణ పేరుతో పిలిపించి భౌతికంగా దాడి చేయడం అమానుషమైన చర్య అని అన్నారు. జర్నలిస్టులకు రక్షణ కరువైందని, అరాచక పాలనకు ఇదొక నిదర్శనమని అభివర్ణించారు. అధికార బలంతో మీడియా గొంతు నొక్కాలని చూస్తే సహించబోమని హెచ్చరించారు.ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ క్షేత్రస్థాయిలో సమస్యలను వెలుగులోకి తెచ్చే జర్నలిస్టులపై దాడులు జరగడం సమాజానికి క్షేమకరం కాదన్నారు. ఘటనకు బాధ్యులైన వ్యక్తులపై కేసులు నమోదు చేసి క ఠినంగా శిక్షించాలని పోలీసు యంత్రాంగాన్ని సిపిఐ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛను అడ్డుకోవడమే ఏపీడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యుడు రఘురాముడు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తే భౌతిక దాడులకు దిగడం సరైనది కాదని ఇది పూర్తిగా పత్రిక స్వేచ్ఛను అడ్డుకోవడమేనని ఏపీడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యులు రఘు రాముడు విమర్శించారు. ప్రభుత్వం రైతులకు సరిపడా ఎరువులు సరఫరా చేస్తున్న నాయకులు వారికి కావాల్సినంత ఎరువులు తీసుకుంటూ ఉండటం వల్ల సామాన్య రైతులకు అందడం లేదన్నది వాస్తవమైన విషయమని అన్నారు. ఇలాంటి పరిస్థితులలో రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చిన ఏపీ టుడే రిపోర్టర్ ఆంజనేయులుపై దాడి చేయడం పట్ల రఘు రాముడు ఖండించారు. విలేకరిపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత: ఎం.శ్రీహర్ష

-గుత్తి పెట్రోల్ బంక్ కూడలిలో ఉమ్మడి జిల్లా క్షేమం కోసం 'సర్వమత ప్రార్థనలు'
-కర్నూలు ప్రగతి సమితి ఆధ్వర్యంలో హెల్మెట్ల పంపిణీ.. సామాజిక సేవకులకు సత్కారం
-పాల్గొన్న ట్రాఫిక్ మరియు 4వ పట్టణ సిఐ



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

రహదారులపై ప్రయాణం చేసే సమయంలో చేసే చిన్నపాటి నిర్లక్ష్యం కుటుంబాలను అంధకారంలోకి నెట్టేస్తుందని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను విధిగా పాటించాలని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.శ్రీహర్ష కోరారు. ఆదివారం నగరంలోని గుత్తి పెట్రోల్ బంక్ కూడలిలో ఉమ్మడి జిల్లాలో రోడ్డు ప్రమాదాలు తగ్గాలని కాంక్షిస్తూ ఆధ్వర్యంలో 'సర్వమత ప్రార్థనలు' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్, 4వ పట్టణ సిఐ విక్రమసింహా, మేధావుల ఫోరం కన్వీనర్ మన్సూర్ రహేమాన్, సూర్యనారాయణ టెంపుల్ చైర్మన్ రామకృష్ణలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ప్రమాద రహిత సమాజమే లక్ష్యం. ఈ సందర్భంగా శ్రీహర్ష మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం వల్ల కలిగే వేదన వర్ణనాతీతమని ఆవేదన వ్యక్తం చేశారు. తన ఆత్మీయులు ప్రమాదాల్లో చనిపోవడం తనను కలిచివేసిందని, అందుకే సమాజంలో మార్పు కోసం ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. వాహనం నడిపేటప్పుడు ఒక్క క్షణం వహించే జాగ్రత్త అనేక కుటుంబాలను కాపాడుతుందని సూచించారు. ప్రమాదంలో ఉన్న వారికి సహాయం చేయడం మానవత్వమని, సురక్షిత ప్రయాణాన్ని ప్రతి ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. హెల్మెట్ల పంపిణీ ప్రతిజ్ఞ. ముందుగా రోడ్డు ప్రమాదాల్లో మరణించిన ప్రముఖుల చిత్రపటాలతో కూడిన పోస్టర్లను అతిథులు ఆవిష్కరించారు. ద్విచక్ర వాహనదారులకు, ఆటో, లారీ డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. అనంతరం పలువురు వాహనదారులకు శిరస్త్రాణాలు (హెల్మెట్లు) పంపిణీ చేసి, నిబంధనలు పాటిస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. రియల్ హీరోలకు సన్మానం. ఇటీవల శిరివెళ్ల సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంలో సాహసోపేతంగా 40 మంది ప్రాణాలను రక్షించిన మేరాజ్, సమీర్‌లను సమితి సభ్యులు ఘనంగా సత్కరించారు. అలాగే రోడ్డు భద్రతపై కృషి చేస్తున్న రిటైర్డ్ ప్రిన్సిపాల్ కే.చెన్నయ్య, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ రషీద్‌లను అతిథులు సన్మానించారు. అతిథుల ప్రసంగం:ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్, 4వ పట్టణ సిఐ విక్రమసింహా మాట్లాడుతూ.. హెల్మెట్ ధరించడం, వేగ నియంత్రణ పాటించడం ద్వారా ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని, సామాజిక సంస్థలు ఇలాంటి చైతన్య కార్యక్రమాలు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హరినాథ్ గౌడ్, డాక్టర్ మధు, చాంద్ బాషా, నాగరాజు, భార్గవ్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలను చూసి ఓట్లు వేయండి



పల్లె వెలుగు

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను చిత్తుగా ఓడించండి అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్. కోడి బ్రదర్స్ మోసగాళ్లు. ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను చిత్తుగా ఓడించి కెసిఆర్ ప్రవేశపెట్టి పథకాలను చూసి ఓట్లు వేయాలని బి ఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. శనివారం మున్సిపల్ పట్టణంలో 2,8 వార్డులో అభ్యర్థులు ఆ నపర్తి శేఖర్, గన్నూరు జనార్ధన్ అభ్యర్థుల ఉద్దేశించి కస్తా ల రోడ్ షో లో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత రెండు సంవత్సరకాలంలో తెలంగాణ అంత అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఏక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి అన్నారు.తాను గత ప్రభుత్వంలో రూ.30 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తిచేస్తే, ఇప్పుడు వచ్చి నేనే లైట్లు వేశా, నేనే రోడ్లు వేశా అని గొప్పలు చెప్పుకుంటూ కొబ్బరికాయ కొట్టుకుంటూ శిలాఫలకాలు వేస్తున్నాడే తప్ప ఎలాంటి అభివృద్ధి చేయని విషయం అందరికీ తెలిసిందేనన్నారు. అమృత్ పథకం కింద తాను మంజూరు చేయించిన రూ.12 కోట్లల్లో ఇంకా రూ.6 కోట్ల నిధులు మున్సిపాలిటీలో మరుగుతున్నట్లు తెలిపారు.

పల్లె వెలుగు



# నేడు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' రద్దు

**-కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి వెల్లడి**

**-జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లోనూ నిలిపివేత**

**-ముఖ్యమంత్రి కాన్ఫరెన్స్ నేపథ్యంలో నిర్ణయం**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించాల్సిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' మరియు 'రెవెన్యూ క్లినిక్' కార్యక్రమాలు రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మంత్రులు, కార్యదర్శులు, శాఖాధిపతులతో నిర్వహించే కీలక కాన్ఫరెన్స్ కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. అన్ని స్థాయిల్లోనూ రద్దు. కేవలం జిల్లా స్థాయిలోనే కాకుండా, డివిజన్ మరియు మండల స్థాయిల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలు రద్దు అయ్యాయని కలెక్టర్ స్పష్టం చేశారు. కావున జిల్లా ప్రజలు, అర్జీదారులు ఎవరూ సోమవారం కలెక్టరేట్‌కు గానీ, సంబంధిత ప్రభుత్వ కార్యాలయాలకు గానీ రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. వర్చువల్ విధానంలో కాన్ఫరెన్స్. సోమవారం ఉదయం 10:30 గంటల నుండి విజయవాడలో ముఖ్యమంత్రి నిర్వహించే ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు అధికారులు అందరూ పాల్గొనాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయిలో: కలెక్టర్, ఎస్పీ, హెచ్ఓడీలు కలెక్టరేట్ నుండి హాజరవుతారు. డివిజన్ స్థాయిలో: ఆర్డీఓల ఆధ్వర్యంలో డివిజన్ అధికారులు తమ కార్యాలయాల నుండి పాల్గొంటారు. మండల స్థాయిలో: తహసిల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు వర్చువల్ విధానంలో హాజరు కావాలి. సచివాలయ స్థాయిలో: స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయ సిబ్బంది ఖచ్చితంగా ఆయా సచివాలయాల నుండే ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు అందరూ విధిగా ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరు కావాలని ఆమె పేర్కొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతకు సన్మాన సభ










**-కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుడిసె ఆది కృష్ణమ్మ.**

ఆదోని (పల్లె వెలుగు):-

2025-26 విద్యా సంవత్సరానికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతల సన్మాన సభను అన్ ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ తరఫున ఉమ్మడి కర్నూలు జిల్లాల్లో ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల్లో నుండి ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారికి పురస్కారాల బహుకరణ కార్యక్రమం కర్నూలు టౌన్ నందు గల జిల్లా పరిషత్ ఆడిటోరియం లో 8వ తేదీ ఆదివారం కర్నూలు నంద్యాల జిల్లా నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీమతి గుడిసె ఆది కృష్ణమ్మ హాజరు కావడమైనది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో యూపీఎస్ఎఫ్ ఆంధ్ర ప్రదేశ్ యొక్క సభ్య పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల నుండి ఎంపికైన 64 మంది పాల్గొన్నారు. కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన మరియు డా. సర్వేపల్లి రాధాకృష్ణ మరియు మహాత్మా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడంతో ప్రారంభమైనది.

# శ్రీశైలంలో వైభవంగా ప్రారంభమైన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు







పల్లె వెలుగు శ్రీశైలం

శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి ఫిబ్రవరి 8 నుండి 18 వరకు 11 రోజులపాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా యాగశాల ప్రవేశం చేసి ఆలయ ఈవో శ్రీనివాసరావు దంపతులు, ప్రారంభించారు అర్చకులు వేదపండితులు యాగశాలలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు గణపతి పూజ,శివసంకల్పం,చండీశ్వరపూజ,కంకణాధారణ,అఖండ దీపారాధన,వాస్తు పూజ,వాస్తు హోమం వివిధ విశేష పూజలు నిర్వహించి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వైభవంగా శ్రీకారం చుట్టారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే శివరాత్రి బ్రహ్మోత్సవాలకు 7 లక్షల మంది భక్తులు క్షేత్రానికి వచ్చి శ్రీస్వామి అమ్మ వారి దర్శిస్తారని అంచనా వేశామన్నారు అలానే భక్తులకు 30 లక్షల లడ్డూలు అందుబాటులో ఉంచామని నిరంతరం నాలుగు క్యూలైన్ల ద్వారా భక్తుల స్వామి అమ్మ వాళ్ళని దర్శించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని నేటి నుండి 12వ తేదీ వరకు ఇరుముడి కలిగిన శివ స్వాములను మాత్రమే స్వామివారి స్పర్శ దర్శనానికి అనుమతిస్తామని ఈవో శ్రీనివాసరావు తెలిపారు...నేటి నుంచి మొదలైన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో సాయంత్రం 5 : 30 గంటలకు అంకురార్పణ,అగ్నిప్రతిష్టాపన పూజలు అనంతరం 7 గంటల నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ ధ్వజారోహణ ద్వజపట ఆవిష్కరణ చేస్తారు రేపటి నుండి ప్రతిరోజూ సాయంత్రం వివిధ వాహనసేవలతో శ్రీశైలం క్షేత్ర పురవీధులలో గ్రామోత్సవం జరుగుతుందని దేవస్థానం ఈవో శ్రీనివాసరావు తెలిపారు.

# దీక్షల్లో అత్యుత్తమైనది శివ దీక్ష

**నమశ్శివాయ నామస్మరణతో మార్మోగిన**

**శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం**



నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 08

మండల పరిధిలో ని ముగతి గ్రామం లో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివ దీక్షలు గత కొద్ది రోజుల నుంచి ప్రారంభమయ్యాయి. శివ స్వాముల ఓం నమశ్శివాయ నామస్మరణతో ఆలయ మార్మోగింది.ఈ రోజు ఆలయ ప్రధాన అర్చకులు పవన్ స్వామి ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో శివ భక్తులకు ఇరుముడి నెత్తిన పెట్టి శివ స్వాములను సాగనంపారు. నుదుటన, విభూతి కుంకుమ ధరించిన శివ స్వాములకు ప్రతిరోజు శివుడికి అభిషేకం నిర్వహించారు. ప్రతి యేట:- శివరాత్రి ముందు శివుడి మలధారణ చేసి, శివరాత్రి నాడు లింగోద్భవ సమయంలో మాల విరమణ చేస్తారు. అయితే దాదాపు 32 సంవత్సరాల నుండి ప్రతియేటా శివుడి మాల వేసుకోవడం అనవాయితీగా వస్తుంది. మానవుడు భగవత్ దీక్ష కలిగియుంటే అరిష్టాలు తొలిగి, సిరి సంపదలు, సుఖ సంతోషాలు, కల్గుతాయని భక్తుల విశ్వాసం. దీక్షల్లో అత్యు త్తమైనది శివ దీక్ష, లయకారుడైనా శివుడిని రూపం ధరిస్తే మోక్షం కల్గుతుందని భక్తుల నమ్మకం.. అందుకే శుభకరుడైన మహాశివుడిని భక్తులు కొలుస్తారు. దీక్షల్లో అత్యుత్తమైనది శివదీక్ష.. మహాశివరాత్రి వరకు 41 రోజుల పాటు శివమాల ధరిస్తారు.. ప్రతి రోజు సూర్యోదయం, మధ్యాహ్నం, సాయంత్రం ఇలా ప్రతి రోజు కఠిన నియామాలతో శివుడిని పూజిస్తూ. కఠిక నేలపై నిద్రిస్తారు. వీటిలో శివ దీక్షలు మహామండలం 108 రోజు, మండల దీక్ష 41 రోజులు, అర్ధమండల దీక్ష 21 రోజులు 11 రోజులు ధరిస్తారు. శివమాల ధరించే స్వాములు కఠిన నియమాలు పాటిస్తారు. తప్పునిసరి సరిగా శివుడికి అభిషేకం చేసిన తర్వాతనే లింగం ధరించిన స్వాములు మాలలు వేస్తారు.. చందన వర్ణం వస్త్రాలను ధరించి, నుదుట విభూతి, కుంకుమ చందనం, మెడలో రుద్రాక్షమాల ధరిస్తారు. దీక్ష సమయంలో మంచి నియమాలు పాటిస్తే సంపూర్ణ ఫలితం లభిస్తుందని అర్చకులు తెలిపారు. అంతే కాకుండా భక్తులకు ఉచిత అన్నదానం కోసం ఇంటి ఇంటికి భిక్షాటన చేసి బియ్యం సేకరించి రోజు నిత్య అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఇరుముడి కట్టుకొని శ్రీశైలం వెళ్లే శివ స్వాములకు గ్రామ నాయకులు ముగతి ఈరన్న గౌడ్, భార్గవ్ యాదవ్ లు రెండు వాహనాలు ఉచితంగా పంపించారు. ఈ కార్యక్రమం లో గురుస్వాములు నరసింహస్వామి,వెంకటరెడ్డి స్వామి, శివ స్వామి, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టిడిపి మండల ఇన్చార్జి ప్రభాకర్ రెడ్డిను సన్మానిస్తున్న కబడ్డీ నిర్వాహకులు



పల్లె వెలుగు -ప్యాపిలి

వైభవంగా శ్రీ వెంకటరెడ్డి స్వామి తిరునాళ్ల.ఆధ్యాత్మికతతో పాటు క్రీడా ఉత్సాహం-కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డిప్యాపిలి శ్రీ వెంకటరెడ్డి స్వామి తిరునాళ్ల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొనగా, ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలు క్రీడా పండగను తలపించాయి. గ్రామస్తులు, క్రీడాభిమానుల కోలాహలం మధ్య ఈ పోటీలు అత్యంత ఉత్సాహంగా సాగాయి.ఈ కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథిగా టీడీపీ ప్యాపిలి మండల ఇంచార్జ్ ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఆయన క్రీడాకారులకు కరచాలనం చేసి, వారిని పరిచయం చేసుకున్న అనంతరం పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్యాపిలి ప్రాంతంలో క్రీడలకు పూర్వ వైభవం తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. క్రీడాకారులు పట్టుదల, క్రమశిక్షణతో ఆడితే జాతీయ స్థాయికి ఎదగవచ్చని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయని ఆయన కొనియాడారు.క్రీడలను ప్రోత్సహిస్తున్న ప్రభాకర్ రెడ్డిని కబడ్డీ నిర్వాహక కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్, కొంగనపల్లె మధు, రామ్మోహన్, ఎస్కే వలి, వెంకటేష్, రమేష్, మధు నాయుడు,చంద్ర, నరేష్,ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుపై దాడి కేసులో పోలీసులకు ఫిర్యాదు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 8:



ఏపీ టుడే మీడియా రిపోర్టర్ ఆంజనేయులుపై శనివారం జరిగిన దాడి కేసులో ఆదివారం మధ్యాహ్నం బాధితుడు ఆంజనేయులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితుడితో పాటు పాత్రికేయులు కొండయ్య, జమాల్, గిరి, ఇస్మాయిల్, సుబ్బయ్య, చంద్రబాబు, నాగా కాంతురెడ్డి, నాగరాజు, నాగవర్ధన్ రెడ్డి, సిటీ కేబుల్ భాషా, శ్రీనివాసులు, వెంకటసుబ్బన్న, తదితరులు కూడా వెళ్లారు. స్టేషన్లో ఉన్న ఏఎస్ఐ అక్బర్ కు ఫిర్యాదు అందజేశారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు గ్రామంలోని పర మటూరు రైతు సేవ సహకార సంఘం లో రైతులకు యూరియా సక్రమంగా అందలేదని పలువురు రైతులు సమాచారం అందించిన మేరకు శుక్రవారం ఏపీ టుడే లో వార్త ను ప్రసారం చేయడం జరిగిందని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కు చెందిన ఇద్దరు అధికారులు సొసైటీ కి విచారణ నిమిత్తమై వస్తున్నారని బ్యాంకు డైరెక్టర్ ఇస్మాయిల్ ఫోన్ చేసి చెప్పాడని, మీరు బ్యాంకుకు రావాలని కూడా చెప్పాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఏడవ తేది మధ్యాహ్నం తాను బ్యాంకుకు వెళ్ళగా అక్కడ టిడిపి మండల కన్వీనర్ ముమ్మడి నాగ కృష్ణారెడ్డి నన్ను చూసి ఆగ్రహం వ్యక్తం చేస్తూ నానారకాలుగా దుర్భాషలాడి నాపై దాడి చేసి కన్నుపైన గుద్దాడని, దీంతో అక్కడ ఉన్న కొందరు వ్యక్తులు జోక్యం చేసుకొని కృష్ణారెడ్డిని ఆపారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దాడి కారణంగా నా ముఖం కన్ను నొప్పిగా ఉండటంతో నేను నంద్యాల ప్రభుత్వాసుపత్రికి వెళ్లి చికిత్స పొందడం జరిగిందని పేర్కొన్నాడు. కృష్ణారెడ్డి తనపై దాడి చేసిన సంఘటనకు సంబంధించి తన వద్ద వీడియోలు ఆధారాలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. నేను విధి నిర్వహణలో ఉన్న సమయంలో నాపై దాడి చేసిన వ్యక్తిపై చట్టప్ర కారం కఠినంగా చర్యలు తీసుకొని, కేసు నమోదు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సమగ్రంగా విచారణ జరిపి చర్యలు చేపట్టాలని ఆంజనేయులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# వైభవంగా కలశ స్థాపన మహోత్సవం

**పాల్గొన్న టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి గోవింద గౌడ్**

హోళగుంద పల్లె వెలుగు ఫిబ్రవరి 08



స్థానిక మండలంలో ఈశ్వర స్వామి ఆలయంలో వేద పండితుల ఆధ్వర్యంలో కలశ స్థాపన మహోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈ. గోవింద గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజల్లోభాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు, శివస్వాములు ఈ. గోవింద గౌడ్ కు. శాలువా, పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తులు, గ్రామ పెద్దలతో కలిసి ఆలయ అభివృద్ధి, గ్రామ శ్రేయస్సు కోసం ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు శంకరప్ప, టీడీపీ మాజీ మండల కన్వీనర్ వీరన్ గౌడ్.,దిడ్డి నాగప్ప, దిడ్డి మల్లయ్య, రామాంజనేయులు సిద్దలింగప్ప గ్రామ పెద్దలు,శివ స్వామి లు భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
సోమవారం 09-02-2026

## నూతన ఎస్సై ని సత్కరించిన బసిరెడ్డి రవీంద్రారెడ్డి



**పోరుమామిళ్ల ఫిబ్రవరి 8 (పల్లె వెలుగు)**
పోరుమామిళ్ల మండలం నూతన ఎస్సైగా నియమితులైన హనుమంతును ఆదివారం బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బస్సు రెడ్డి రవీంద్రారెడ్డి శాలువా పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలని ఆయన కోరారు ప్రజల నుంచి వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. ఆయనతోపాటు టిడిపి నాయకులు శంకర్ రెడ్డి, గాలి మురళి,మౌలాలి, శ్రీనివాసులు, పుల్లయ్య తదితరులు ఉన్నారు.

## కర్నూలులో భక్తిశ్రద్ధలతో భానుసప్తమి వేడుకలు

### –లోక కల్యాణం కోసం సూర్య మండల ఆరాధన





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
కర్నూలు నగరంలోని శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం ఆదివారం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. అవధూత దత్త పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ దివ్య ఆశీస్సులతో, మాఘ మాస పుణ్యకాలం 'భానుసప్తమి' పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో లోక కల్యాణం, విశ్వశాంతిని కాంక్షిస్తూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. శాస్త్రోక్తంగా సూర్యార్చనలు హోమాలు. ఉదయం నుండే ఆలయంలో వేద మంత్రోచ్చారణల మధ్య త్రిచ, మహాసౌర, అరుణ పూర్వకముగా సూర్య మండల ఆరాధన నిర్వహించారు. స్వామివారికి విశేష అభిషేకాలు, సూర్యార్చనలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ముఖ్యంగా ఆరోగ్యాన్ని ప్రసాదించే సూర్య నమస్కారాలు, అగ్ని సాక్షిగా సాగిన శ్రీ మరియు అరుణ హోమాలు భక్తులను పరవశింపజేశాయి. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున 'సూర్య దీప సమర్పణ' చేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల కోలాహలం ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు, మాతృమండలి సభ్యులు మరియు కర్నూలు నగర పరిసర ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాద వితరణ జరిగింది. స్వామివారి కృపాకటాక్షాలతో అందరికీ ఆయురారోగ్యాలు కలగాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఆలయ ప్రాంగణం అంతా "ఓం సూర్యాయ నమః" మరియు "జయ గురుదత్త" నామస్మరణతో మారుమోగింది.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు: పట్టణ సీఐ యుగంధర్





**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 8, పల్లె వెలుగు**
నేరాల నియంత్రణలో భాగంగా బహిరంగ మద్యపానాన్ని కట్టడి చేసేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి డ్రోన్ ల సహాయంతో వివిధ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వ్యక్తులను గుర్తించి అరెస్ట్ చేయడం జరుగు తుంధని ఆళ్లగడ్డ పట్టణ సి ఐ యుగంధర్ తెలిపారు. ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణ పోలీసులు పట్టణ పరిధిలోని వివిధ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించేందుకు అవకాశం ఉన్న పలు ప్రాంతాలను ఆదివారం డ్రోన్ లతో జల్లెడ పట్టామన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డు సమీపంలో బహిరంగంగా మద్యం సేవిస్తున్న నలుగురు వ్యక్తులను పోలీసులు డ్రోన్ ద్వారా గుర్తించి అక్కడికి వెళ్లి వారిని పట్టుకోవడం జరిగిందన్నారు. బహిరంగంగా మద్యం సేవించడం నేరమని, ప్రజా భద్రతకు భంగం అని వారికి తెలిపి వారిపై బహిరంగ మద్యపానం చేసినందుకు కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు. రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ పట్టణ పోలీస్ స్టేషన్లో ఆదివారం నాడు రౌడీషీటర్లకు పట్టణ సీఐ యుగంధర్ కౌన్సిలింగ్ ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లు నేర ప్రవృత్తిని మానుకోవాలని సూచించారు. ఒక మారు పోలీసు రికార్డుల్లో పేరు నమోదు అయితే రౌడీ షీటర్లుగా ముద్ర పడిపోతారని అది కుటుంబం పైన కూడా మచ్చ ఉంటుందని కనుక రౌడీ రౌడీ షీటర్లునేర ప్రవృత్తిని దులుకోవాలని సమాజంలో మంచిగా ఉండాలని సీఐ తెలిపారు. పట్టణ ఎస్ఐలు షేక్ నగీన శ్రీనివాసగౌడ్, సిబ్బంది కోటేశ్వరరావు ఉదయ్,

# 85వ రోజుకు చేరిన ఆదోని జిల్లా సాధన దీక్షలు

### -కూటమి నేతల వైఖరిపై నిప్పులు జరిగిన జేఏసీ నేతలు.

**ఆదోని (పల్లె వెలుగు):**
ఆదోనిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి 85వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్షా శిబిరంలో కూర్చున్న వారికి జేఏసీ నాయకులు రఘురామయ్య, కృష్ణమూర్తి గౌడ్, గోపాల ఆచారి పూలమాలలు వేసి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం మరియు స్థానిక నాయకుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రసంగంలోని ప్రజల పట్ల నిర్లక్ష్యం ఇటీవల



ఎమ్మిగనూరు పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రిని కలిసి జిల్లా అంశాన్ని విన్నవించడంలో కూటమి నాయకులు పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. "మా పదవులు ఎక్కడ ఊడిపోతాయో"అన్న భయంతోనే ఒక్క నాయకుడు కూడా జిల్లా డిమాండ్‌ను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లే సాహసం చేయలేదని ఎద్దేవా చేశారు.జిల్లా అంశంపై శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న ఒక దివ్యాంగుడిని కించపరచడం దుర్మార్గమని జేఏసీ నేతలు ధ్వజమెత్తారు. సమస్యను పరిష్కరించాల్సింది పోయి, నిరసనకారులను అవమానించడం జేఏసీ నాయకులను ముఖ్యమంత్రితో కలిసే అవకాశం కల్పిస్తామని నమ్మించి తీసుకెళ్లి స్టేషన్ లో కూర్చోబెట్టడం దుర్మార్గమని అన్నారు.ఆదోని జిల్లా అంశంపై కూటమి నాయకులకు ఎంత శ్రద్ధ ఉందో వారి వైఖరితో స్పష్టమైందని, రాబోయే రోజుల్లో ప్రజలు ఈ ప్రభుత్వానికి, నాయకులకు తగిన రీతిలో బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు.జిల్లా సాధించే వరకు ఈ పోరాటం ఆగదని, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.

# జర్నలిస్ట్ ఆంజనేయులుపై దాడి హేయం: యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం తీవ్ర ఖండన

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండల కేంద్రంలో విధి నిర్వహణలో ఉన్న 'టుడే టీవీ' జర్నలిస్ట్ ఎం. ఆంజనేయులుపై జరిగిన భౌతిక దాడిని యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. అధికార బలంతో జర్నలిస్టుల గొంతు నొక్కడం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు అని ఆయన మండిపడ్డారు. దాడికి కారణం అక్రమాలను ప్రశ్నించడమే..పరమటూరు సహకార సంఘంలో ఎరువుల పంపిణీలో జరిగిన అక్రమాలను ఆంజనేయులు వెలుగులోకి తెచ్చారు. దీనిపై విచారణ పేరుతో పిలిపించి, టీడీపీ మండల అధ్యక్షుడు నాగకృష్ణా రెడ్డి మరియు ఆయన అనుచరులు జర్నలిస్టుపై దాడికి పాల్పడటం పాలక పక్ష దౌర్జన్యానికి నిదర్శనమని సత్యనారాయణ ధ్వజమెత్తారు. వార్తల్లో తప్పులు ఉంటే చట్టపరంగా ఎదుర్కోవాలి కానీ, ఇలా భౌతిక దాడులకు దిగడం పిరికిపంద చర్య అని విమర్శించారు. ఖజీఖీ డిమాండ్లు:కఠిన చర్యలు: దాడికి పాల్పడిన వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలి. మెరుగైన వైద్యం: నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆంజనేయులుకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలి. ప్రత్యేక చట్టం: జర్నలిస్టుల రక్షణ కోసం ప్రభుత్వం వెంటనే 'జర్నలిస్ట్ రక్షణ చట్టం' తీసుకురావాలి. "మీడియాను భయపెట్టి అక్రమాలను దాచిపెట్టలేరు. జర్నలిస్టులకు రక్షణ లేకపోతే సామాన్యుల గొంతు మూగబోతుంది. దాడులు ఆపకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతాం." నీలం సత్యనారాయణ, అధ్యక్షులు. జర్నలిస్టుల స్వేచ్ఛను హరించే ప్రయత్నం చేస్తే సహించేది లేదని, ఈ విషయంలో పోలీసు శాఖ



నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వారు డిమాండ్ చేశారు.

# కొలిమిగుండ్లలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### -భారీగా తరలివచ్చిన హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు

**కొలిమిగుండ్ల విలేకరి(పల్లె వెలుగు న్యూస్)రిపోర్టర్ మహేష్:-**
కొలిమిగుండ్ల మండల కేంద్రంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి స్థానిక జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలకు చెందిన పూర్వ విద్యార్థులు, ప్రస్తుతం విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు, స్కూల్ హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని డాక్టర్ వి.డి. రాజగోపాల్ గారి ఆధ్వర్యంలో సమర్థవంతంగా నిర్వహించడం జరిగింది. ఆయన నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థుల మధ్య అనుబంధాన్ని మరింత



బలపరిచేలా నిలిచింది.కార్యక్రమంలో పాల్గొన్న హెడ్మాస్టర్లు మాట్లాడుతూ, పూర్వ విద్యార్థుల విజయాలు విద్యా సంస్థలకు గర్వకారణమని, ఇలాంటి సమ్మేళనాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా సమాజాభివృద్ధికి కూడా దోహదపడతాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు తమ విద్యార్థులతో గల అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగంగా మాట్లాడారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, తమ జీవిత ప్రయాణంలో ఉపాధ్యాయుల పాత్ర అనిర్వచనీయమని, ఈ రోజు తాము సాధించిన ప్రతి విజయానికి పాఠశాలలే పునాది అని తెలిపారు. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు మార్గదర్శకత్వం ఇవ్వడమే కాకుండా, తమ అనుభవాలను పంచుకోవడం ద్వారా వారికి ప్రేరణ కలిగించారు. డాక్టర్ వి.డి. రాజగోపాల్ గారు మాట్లాడుతూ, పూర్వ విద్యార్థులు ఒక వేదికపై కలుసుకోవడం ద్వారా విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయవచ్చని అన్నారు. భవిష్యత్తులో విద్యార్థుల అభివృద్ధి, పాఠశాలల మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యాపరమైన చర్చలు, అనుభవాల పంచిక వంటి అంశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చివరగా నిర్వహకులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

# శ్రీశైల స్వామి అమ్మవార్లకు శ్రీ కాళహస్తి దేవస్థానం వారిచే పట్టువస్త్రాల సమర్పణ







**పల్లె వెలుగు శ్రీశైలం...**
శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీకాళహస్తి దేవస్థానం వారు స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు.శ్రీకాళహస్తి దేవస్థానం తరుపున ఆ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు సాయిప్రసాద్, కార్యనిర్వహణాధికారి బాపిరెడ్డి ఈ పట్టువస్త్రాలను సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమములో శ్రీకాళహస్తీశ్వరస్వామివార్ల దేవస్థానం ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, సహాయ కార్యనిర్వహణాధికారి ఐ.ఎన్.వి. మోహన్, పర్యవేక్షకులు నాగభూషణం, అర్చకులు, వేదపండితులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సమర్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, అధికారులు, అర్చకులు, వేదపండితులు, శ్రీ కాళహస్తి దేవస్థానం అధికారులకు స్వాగతం పలికారు.అనంతరం శ్రీకాళహస్తి దేవస్థానం



అధికారులు మరియు వైదిక సిబ్బంది మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేసి వస్త్ర సమర్పణ చేయడం జరిగింది.

# వెల్ బేబీ షోలో -కర్నూలు చిన్నారి జైన్ అష్రఫ్ కి మొదటి బహుమతి







హైదరాబాద్ పల్లె వెలుగు ఫిబ్రవరి 08

హైదరాబాదులో 85వ అల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ లో జరిగిన వెల్ బేబీ షోలో కర్నూలుకు చెందిన చిన్నారి సయ్యద్ జైన్ అష్రఫ్ మొదటి బహుమతి సాధించి విశేషంగా ఆకట్టుకున్నాడు. కర్నూలు, అనంతపురం జిల్లాలో జాయింట్ కలెక్టర్ గా పని చేసిన ఖాజా మొహిద్దిన్ కుమారుడు డాక్టర్.జావేద్ అష్రాఫ్, డాక్టర్. షాహిరా దంపతుల కుమారుడు సయ్యద్ జైన్ అష్రాఫ్ వెల్ బేబీ షోలో ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాడు. ఆదివారం సాయంత్రం హైదరాబాదు నగరంలోని నాంపల్లి లో 85వ అల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్- 2026 లో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా యశోద హాస్పిటల్, ఎగ్జిబిషన్ సొసైటీ సంయుక్తంగా నిర్వహించిన వెల్ బేబీ షోలో 15 నెలల సయ్యద్ జైన్ అష్రఫ్ మొదటి బహుమతి గెలుచుకున్నాడు. ఇక్కడే గత ఏడాది జరిగిన 100 రోజుల పిల్లలకు నిర్వహించిన వెల్ బేబీ షో లో కూడా జైన్ అష్రఫ్ మొదటి బహుమతి గెలుచుకోవడం జరిగింది. మొదటి బహుమతి సాధించడం పట్ల అష్రాఫ్ తాత ఖాజా మొహిద్దిన్, తల్లిదండ్రులు డాక్టర్.జావేద్ అష్రాఫ్, డాక్టర్. షహిరా, వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# బిసి శక్తులంతా ఏకం కావాలి-22న విజయవాడ నందు బిసి సింహగర్జన

నంద్యాల బ్యూరో ఫిబ్రవరి 08 (పల్లె వెలుగు):

బిసి శక్తులంతా ఏకం కావాలని, 22న విజయవాడ నందు నిర్వహించే బిసి సింహగర్జనను జయప్రదం చేయాలని బిసి సంఘ నాయకులు పిలుపునిచ్చారు. నంద్యాల పట్టణం నూనెపల్లి వద్ద ఉన్న బీవీపీ కార్యాలయంలో ఆదివారం బీసీవై పార్టీ ఆధ్వర్యంలో విజయవాడ నందు నిర్వహించే బిసి సింహగర్జన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భారత చైతన్య యువజన పార్టీ పిఎసి మెంబెర్ పాల రమేష్, నంద్యాల, కర్నూలు జిల్లాల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. బండారు నాగేశ్వరరావు యాదవ్, కంది వరుణ్ యాదవ్, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి హక్కులు కాపాడుకోవడానికి ప్రతి బీసీ బహుజనులు ఐక్యత కావలసిన సమయం ఆసన్నమైందన్నారు. బిసిలు విడివిడిగా ఉండకుండా,



బీసీ సంస్థలు, బీసీ సంఘాలు, బీసీ శక్తులు, వ్యక్తులు ఐక్య సంఘటనగా ఏర్పడవలసిన అవసరం ఉందని, ఐక్య సంఘటనగా ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. బీసీ రాజ్యం సాధించేంతవరకు బీసీల ఐక్యత, ఐక్య సంఘటనలు కలిసి పని చేయాలని, మనం ఐక్యశీగా కలిసి మెలిసి పనిచేస్తేనే బీసి రాజ్యం సాధించుకోగలమన్నారు. చంద్రబాబు ఎన్నికల మానిఫెస్టోలో 50 ఏళ్ల బిసి లకు పింఛన్ ఇస్తామని, బిసి కార్పొరేషన్ ద్వారా రుణాలు, కులగణన చేస్తామని, బిసి రక్షణ చట్టం తెస్తామని, విద్య, ఉద్యోగం, చట్టసభల్లో 44 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని హామీ ఇచ్చి ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. అమరావతి నందు కంపెనీలకిచ్చిన విధంగా బిసి లకు వెయ్యి ఎకరాల స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 22వ తేది బిసివై పార్టీ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించే సింహ గర్జనసభకు రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాదిగా బీసీలు, బడుగు, బలహీన వర్గాలు తరలి వచ్చి రామచంద్రయాదవ్ కు సంపూర్ణ మద్ధతు తెలపాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘము రాష్ట్ర కార్యదర్శి రఘురాముడు యాదవ్, బిసి సంఘము జిల్లా అధ్యక్షులు వెంకట సుబ్బయ్య, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు కడియం సాంబశివుడు, సోషల్ మీడియా కుమ్మరి గిరిబాబు, నారాయణస్వామి పాల్గొన్నారు.

# యువతను వంచించిన కాంగ్రెస్‌ను నిలదీయండి

**-జిల్లా సాధకుడు ముంజల బిక్షపతిని భారీ మెజారిటీతో గెలిపించండి**

**-ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పిలుపు**

ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 8 పల్లె వెలుగు

ములుగు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ జైత్రయాత్ర కొనసాగుతోంది. జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు, నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి గారితో కలిసి వార్డుల్లో ఇంటింటికీ తిరుగుతూ బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ.. ములుగు జిల్లా సాధన ఉద్యమకారుడు, ములుగు జిల్లా కోసం అలుపెరగని పోరాటం చేసిన జిల్లా సాధకుడు ముంజల బిక్షపతి ని మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలి“ అని పిలుపునిచ్చారు. యువతకు నిరుద్యోగ భృతి దగా: “ఎన్నికల ముందు యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని నమ్మబలికిన కాంగ్రెస్,



నేడు నిరుద్యోగులను నట్టేట ముంచింది. ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను యువత నిలదీయాలి. ‘మా నిరుద్యోగ భృతి ఏది? మా ఉద్యోగాల సంగతి ఏమైంది?‘ అని సూటిగా ప్రశ్నించాలి.కేసీఆర్ గారి అభివృద్ధి - మెడికల్ కాలేజ్: “ములుగును జిల్లాగా ప్రకటించి, మెడికల్ కాలేజీని మంజూరు చేసి భవన నిర్మాణ పనులు ప్రారంభించింది కేసీఆర్ గారే. ములుగును మున్సిపాలిటీగా మార్చి అభివృద్ధి బాట పట్టించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది.“అధికారం కోసం ప్రజలకు 420 హామీలు ఇచ్చి, నేడు ఒక్కటి కూడా నెరవేర్చకుండా ప్రజలను వంచించిన ఈ ప్రభుత్వానికి మున్సిపల్ ఎన్నికల్లో 420 వాళ్లకు బుద్ధి



చెప్పాలి.బిక్షపతి కి మద్దతుగా లక్ష్మణ్ బాబు ప్రచారం. ములగు జిల్లా సాధనలో ముందుండి పోరాడిన ముంజల బిక్షపతి లాంటి ఉద్యమకారులు మనకు కావాలి. ఆయన గెలుపు ములుగు అభివృద్ధికి గెలుపు. కాబట్టి ఓటర్లందరూ ఆలోచించి, యువత అండగా ఉండి బిఆర్ఎస్ పార్టీకి, కారు గుర్తుకు ఓటు వేసి ముంజల బిక్షపతి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలి“ అని లక్ష్మణ్ బాబు గారు ఇంటింటికీ వెళ్లి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యాసంగి రైతు భరోసాపై కీలక అప్‌డేట్- నిధుల విడుదల ఎప్పుడంటే

*-యాసంగి రైతు భరోసా కోసం ప్రభుత్వ కసరత్తు*

*-నిధుల కోసం బహిరంగ మార్కెట్ నుంచి రూ.9,000 కోట్ల రుణం*

*-ఈ నెల 10న ఆర్బీఐ ద్వారా నిధుల సమీకరణకు ప్లాన్*

*-మున్సిపల్ ఎన్నికల తర్వాతే నిధులు జమ చేస్తామన్న సీఎం రేవంత్*



హైదరాబాద్ ఫిబ్రవరి 08

తెలంగాణ రైతులకు యాసంగి సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా నిధులను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీ కసరత్తు ప్రారంభించింది. ఇందుకోసం బహిరంగ మార్కెట్ నుంచి రూ.9,000 కోట్ల రుణం సమీకరించేందుకు నిర్ణయించి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఇండెంట్ సమర్పించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తంలో ఒకేసారి రుణం తీసుకోవడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.ఈ నెల 10న ఆర్బీఐ నిర్వహించే ఈవేలం ద్వారా నిధులను సమీకరించేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. 13 ఏళ్ల కాలపరిమితితో రూ.2,000 కోట్లు, 16 ఏళ్లకు మరో రూ.2,000 కోట్లు, 21 ఏళ్ల కాలపరిమితితో రూ.2,500 కోట్లు, 27 ఏళ్లకు రూ.2,500 కోట్ల చొప్పున రుణం తీసుకోనుంది. ఈవేలం ప్రక్రియ పూర్తయ్యాక నిధులు రాష్ట్ర ఖజానాకు చేరనున్నాయి. ఇప్పటికే యాసంగి సీజన్‌కు అర్హులైన రైతుల జాబితా సిద్ధమైనట్లు సమాచారం.అయితే రైతులకు నిధులు ఎప్పుడు జమ అవుతాయన్న అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికలు పూర్తయిన వెంటనే రైతు భరోసా నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని ఇటీవల ఆయన ప్రకటించారు. దీంతో రుణం సమీకరణ ప్రక్రియ పూర్తయినా, ఎన్నికల అనంతరమే రైతుల ఖాతాల్లోకి డబ్బులు చేరే అవకాశం ఉందని ప్రభుత్వం వర్గాలు చెబుతున్నాయి.ప్రభుత్వం పార్టీలకతీతంగా, ఎలాంటి వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని సీఎం పేర్కొన్నారు.

# చనిపోయిన కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం




మానవత్వం చాటుకున్న కాంట్రాక్టర్ బసవరాజు.

ఆదోని (పల్లె వెలుగు): ఈరోజు పెద్దతుంబలం గ్రామం నందు బేడ బుడగ జంగాల కాలనీలో గల బి.జమ్మక్క ఆకస్మికంగా మరణించారు.ఈ యొక్క కుటుంబానికి మట్టి ఖర్చులకు,వైఎస్ఆర్సిపి పార్టీ మాజీ ఎమ్మెల్యే వై. సాయి ప్రసాద్ రెడ్డి స్ఫూర్తితో పెద్ద తుంబలం గ్రామ ఉపసర్పంచ్ తిక్కయ్య చేతుల మీదుగా ఆ కుటుంబానికి కాంట్రాక్టర్ బసవరాజు 5000 వేల రూపాయలను అందజేయడం జరిగింది.గ్రామంలో పేదవారికి మట్టి ఖర్చులు అందజేయడానికి మేము, మా పార్టీ ముందుంటాం అని తెలియజేశారు కాంట్రాక్టర్ బసవరాజు ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డ్ మెంబర్ మహమ్మద్, మస్తాన్, మోతే బంగారప్ప, విభూతి దుర్గాప్ప, కడమంచి స్వామి వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీశైలనికి ఇరుముడితో శివ స్వాములు పాదయాత్ర



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక

గడివేముల మండలంలో మహాశివరాత్రి పండుగ సందర్భంగా శివమాల ధరించిన శివ భక్తాలు (పెసర వాయి) మరియు ఇతర గ్రామాల నుంచి ఆదివారం రోజు మహిమానిత పుణ్యక్షేత్రమైన శ్రీశైల క్షేత్రానికి శివ స్వాములు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. మండల కేంద్రంలోని శివ స్వాములు 41 రోజులు ఉపవాస దీక్షతో శివమాలను ధరించి గ్రామాలలోని శివాలయంలో ఇరుముడి ధారణ చేశారు. మొదట శివాలయం లో శివ స్వాములు భక్తి శ్రద్ధలతో శివలింగానికి పంచామృతభిషేకము, రుద్రాభిషేకం, నిర్వహించారు శివ స్వాములు గోత్రనామాలతో పూజలు నిర్వహించి ఇరుముడి బస్తాలో మల్లికార్జున స్వామికి సంబంధించిన పూజ సామాగ్రి,పసుపు కుంకుమ, గంధము,విభూది కర్పూరము, టెంకాయ, బియ్యము,బిల్వదనాలతో పూజలు నిర్వహించి ఇరుముడి పూజా కార్యక్రమాన్ని గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. పాదయాత్రగా బయలుదేరుతున్న స్వాములకు కుటుంబ సభ్యులు గ్రామస్తులు భాజ భజంత్రీలు మధ్య వీడ్కోలు పలికారు..

# నవ్యాంధ్ర దీపిక రిపోర్టర్ మృతి

కొలిమిగుండ్ల పల్లె వెలుగు న్యూస్ )రిపోర్టర్ మహేష్ :-



కొలిమిగుండ్ల మండల ఒకప్పటి నవ్యాంధ్ర దీపిక దినపత్రిక రిపోర్టర్ మృతి. వివరాల్లోకి వెళితే స్థానిక కొలిమిగుండ్ల గ్రామానికి చెందిన చాకలి రవికుమార్ వయస్సు 40 సంవత్సరాలు, నవ్యాంధ్ర దీపిక దినపత్రికలో కొంతకాలముగా రిపోర్టర్ గా పని చేశారు. తరువాత అతను తన పని తాను చేసుకుంటూ వెళ్ళగా తన కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఒక ఆరు నెలల నుంచి అతనికి ఆరోగ్యం క్షీణించి హాస్పిటల్ కు వెళ్ళినా కూడా రోగం నయం కాలేదు. డాక్టర్స్ అతని ఆరోగ్య పరిస్థితి గురించి కుటుంబీకులకు తెలియపరిచారు. అతని ఆరోగ్య పరిస్థితి విషమించి ఇవాళ ఇంటిదగ్గర మృతి చెందడం జరిగినది. కుటుంబీకులు అతని మృత్యువును తెలుసుకొని చాలా బాధపడ్డారు కుటుంబానికి తీరనిలోటు ఏర్పడింది.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
సోమవారం 09-02-2026

# మహానందిలో ఉచిత కంటి వైద్య శిబిరం



**మహానంది, పల్లె వెలుగు**
మహానందిలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నంద్యాల ప్రణవ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్ రామసుబ్బారెడ్డి నిర్వహించారు. ఆదివారం ఈ కార్యక్రమాన్ని మహానంది దేవస్థానం ఆలయ ఈవో ఎన్ .శ్రీనివాసరెడ్డి హాజరై ప్రారంభించారు. అనంతరం సిబ్బందికి, గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా అందరికీ కంటి ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో మధు, పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 8**
ఎమ్మిగనూరులోని స్థానిక సుందరయ్య భవన్ లో ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా కమిటీ సమావేశంలో, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని, లేకపోతే రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ₹6,400 కోట్లు, కర్నూలు జిల్లాలో ₹113 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉండటంతో లక్షలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికే చదువు పూర్తైన విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం కళాశాలలకు వెళ్తే యాజమాన్యాలు వేధింపులకు గురిచేస్తున్నాయని, దీనికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే బకాయిలు చెల్లించి, విద్యార్థులను వేధిస్తున్న ప్రైవేట్ కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయాల ముట్టడి, రాస్తారోకోలు, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# నేడు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ రద్దు

**-నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**



**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**
కర్నూలు నగరపాలకలో సోమవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మంత్రులు, సెక్రటరీలు, శాఖాధిపతులతో నిర్వహించే కీలక కాన్ఫరెన్స్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కాబట్టి నగర ప్రజలు గమనించాలని సూచించారు.

# ప్రతి ఏడాది ఒక మంచి పని



**పల్లె వెలుగు**
అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల కమిటీ సభ్యులతో హైదరాబాద్‌లో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. దాదాపు 5 గంటల పాటు కొనసాగిన ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శివ శంకర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అంజి యాదవ్ అధ్యక్షత వహించారు. రాబోయే రోజుల్లో రెండు రాష్ట్రాల్లో జిల్లా, మండల, టౌన్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడానికి సంబంధించి సన్నాహక ప్రణాళికలను ఈ సందర్భంగా ప్రారంభించారు.

# అన్నం పెట్టినోళ్లకు ఓటేద్దామా -సున్నం పూసినోళ్లకు ఓటేద్దామా

**-సదాశివపేట ఓటర్లతో హరీశ్‌రావు**
**-కాంగ్రెస్ పాలనపై ఘాటు విమర్శలు**
**- కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి గుర్తుచేసిన హరీశ్‌రావు**

**సదాశివపేట ఫిబ్రవరి 08 పల్లె వెలుగు**
మెదక్ జిల్లా సదాశివపేటలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "అన్నం పెట్టినోళ్లకు ఓటేద్దామా.. సున్నం పూసినోళ్లకు ఓటేద్దామా?" అంటూ ప్రజలను ప్రశ్నించారు. రెండున్నరేళ్ల పాలనలో రేవంత్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీలేదని విమర్శించారు. భార్యకు బస్సు ఫ్రీ ఇచ్చి, భర్తకు డబుల్ టికెట్ ఇచ్చినట్టుగా ప్రజలను మోసం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రూ.4 వేల పెన్షన్లు ఇవ్వలేదని, ఒక్కొక్కరికీ రూ.52 వేల వరకు బకాయిలు ఉన్నాయని ఆరోపించారు. "అవ్వాతాతలు మీకు రావాల్సిన బకాయి రూ.52 వేలు అడగండి" అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. కేసీఆర్ హయాంలో సదాశివపేట, సంగారెడ్డిలో ఆస్పత్రులు, కొత్త బస్టాండ్, తాగునీటి సమస్యల పరిష్కారం వంటి అభివృద్ధి పనులు జరిగాయని గుర్తుచేశారు. బిడ్డ పుడితే కేసీఆర్ కిట్ ద్వారా ఆర్థిక సాయం, కల్యాణలక్ష్మీ కింద ఆడబిడ్డల పెళ్లికి ఆర్థిక మద్దతు ఇచ్చామని తెలిపారు. రేవంత్ రెడ్డి "తులం బంగారం ఇస్తా" అన్న మాట అమలు చేశారా? ఒక్కరికైనా అందిందా? అని ప్రశ్నించారు. గొర్రె పిల్లల పథకం, చేప పిల్లల పథకం, కేసీఆర్ కిట్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని విమర్శించారు. మున్సిపాలిటీలకు నిధులు ఇచ్చి బస్తీ దవాఖానాలు, వీధిలైట్లు, రోడ్లు, పార్కులు ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. అన్ని వర్గాల



ప్రజలను మోసం చేసిన ప్రభుత్వానికి ఓట్లేసి గోస పడాలా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే సదాశివపేటకు స్పెషల్ ప్యాకేజీ తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామని హరీశ్‌రావు హామీ ఇచ్చారు. చెత్త మాటలు వద్దు.. అభివృద్ధి కావాలంటూ ఓటుతోనే సమాధానం చెప్పాలని కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థులందరినీ గెలిపించాలని, ప్రజల సమస్యలన్నింటినీ పరిష్కరించే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు.

# అంతిమ విజయం కాంగ్రెస్ దే-మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

**ఫిబ్రవరి 08 పల్లె వెలుగు**
శ్రీరాంసాగర్ రెండో దశను ఆధునికరించి సూర్యాపేట శాసనసభ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. తద్వారా నియోజకవర్గ పరిధిలోని చివరి అంచు వరకు సేద్యానికి వెసులుబాటు అవుతుందని ఆయన చెప్పారు.పురపాలక సంఘం ఎన్నికలను పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు .అంతకు ముందు సూర్యాపేట మెడికల్ కాలేజ్ నుండి పాత బస్టాండ్ ,పొట్టి శ్రీరాములు సెంటర్ మీదుగా తెలంగాణా తల్లి విగ్రహం వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,ఏ.ఐ. సి.సి సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,డి సి సి అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, పి.సి సి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ పాలనలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిని చేసిన దొడ్డు బియ్యం తినడానికి ప్రజలు విముఖత చూపడంతో పక్క దారి పట్టి అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయన్నారు.తద్వారా దొడ్డు బియ్యం మీద రాష్ట్ర ప్రభుత్వం పెడుతున్న ఖర్చు 12000 కోట్లు వృధా కావడంతో పాటు ప్రభుత్వం పంపిణీ చేసిన దొడ్డు బియ్యం దారి మళ్ళీ బీర్ల కంపెనీలకు,కోళ్ల ఫారాలకు అక్రమంగా తరలి పోయాయని ఆయన ఆరోపించారు.వీటన్నింటినీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం సమగ్రంగా అధ్యయనం జరిపి పేదల కళ్ళలో వెలుగులు నింపేందుకు గాను ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఆయన తెలిపారు.యావత్ భారతదేశంలోనే మొట్ట మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన ఈ విప్లవాత్మకమైన కార్యక్రమం ద్వారా రాష్ట్ర జనాభాలో 85% మందికి లబ్ది చేకూరుతుందని ఆయన తెలిపారు. పదేళ్ల బి.ఆర్ ఎస్ పాలనలో డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మభ్యపెటారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకా ప్రతీ శాసనసభ నియోజకవర్గానికి 3,000 ఇల్లు మంజూరు చేస్తున్న అంశాన్ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా అనుసరించిన రైతాంగ విధానాలతో ధాన్యం దిగుబడి లో తెలంగాణా రాష్ట్రం ఆల్ టైం రికార్డ్ నమోదు చేసుకుందని ఆయన పేర్కొన్నారు.ధాన్యం దిగుబడి లోనే కాదు కొనుగోలు లోనూ తెలంగాణా రాష్ట్రం ఆల్ టైం రికార్డ్ నమోదు చేసుకుందని ఆయన చెప్పారు. ఖరీఫ్ సీజన్ లో 148 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అయితే ప్రభుత్వం రైతుల నుండి 72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందన్నారు.ప్రభుత్వం రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి మద్దతు ధర తో పాటు బోనస్ లను కలుపుకుని 19,000 వేల కోట్లు




చెల్లించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సాధించిన అద్భుతమైన విజయాలను ప్రస్తావిస్తూ వీటన్నింటినీ గమనిస్తున్న ప్రజలు పురపాలక సంఘాల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సన్నద్ధమతున్నారని ఆయన చెప్పారు. సమన్వయంతో పనిచేస్తే సూర్యాపేట పురపాలక సంఘం ఎన్నికల్లో విజయం సాదించేది ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీనే నన్నారు.కాంగ్రెస్ పార్టీ పై ప్రజాలకు విశ్వసనీయత పెరుగుతోందని అందులో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కు కంచుకోటగా నిలిచిందన్నారు. మొన్నటి లోకసభ ఎన్నికల్లో సూర్యాపేట జిల్లాల్లోని నాలుగు శాసనసభ నియోజకవర్గాలలో వచ్చిన మెజారిటీ దేశంలో మరెక్కడా రాలేదన్నారు.వర్తక,వ్యాపార ,వాణిజ్య వర్గాలకు కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. బడుగు బలహీన, ముస్లిం మైనారిటీ వర్గాల అభ్యున్నతికి అవిరళ కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఆయా వర్గాలు మద్దతు పలకాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

# తప్పుడు ప్రచారాలకు సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ





**-జిల్లాల రద్దు, సింగరేణి మెడికల్ బోర్డు రద్దు ఆలోచనలే లేవు**
**-జిల్లాల పునర్వ్యవస్థీకరణపై స్పష్టత**
**-సింగరేణి కార్మికుల ప్రయోజనాలకు భరోసా**
**-భూపాలపల్లి అభివృద్ధిపై దృఢ సంకల్పం**

**చెల్పూరు (జయశంకర్ భూపాలపల్లి జిల్లా), ఫిబ్రవరి 08**
కొన్ని జిల్లాలను రద్దు చేస్తారని, సింగరేణి మెడికల్ బోర్డును రద్దు చేస్తారంటూ జరుగుతున్న తప్పుడు ప్రచారాలపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్వయంగా స్పష్టతనిచ్చారు. ఏ జిల్లాను తొలగించే ఆలోచనగానీ, కొత్త జిల్లాలను ఏర్పాటు చేసే యోచనగానీ ప్రభుత్వ పరిశీలనలో లేదని తేల్చిచెప్పారు. సింగరేణి మెడికల్ బోర్డు రద్దుపై జరుగుతున్నది పూర్తిగా తప్పుడు, విష ప్రచారమని పేర్కొన్నారు. 'ప్రజా పాలన ప్రగతి బాట' కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూరు గ్రామంలో జరిగిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. "జిల్లాల విషయంలో ఎలాంటి మార్పులు చేయాలన్నా బహిరంగంగా ప్రజలకు తెలియజేసి, శాసనసభలో చర్చించి, ప్రతిపక్షాల సూచనలు తీసుకున్న తర్వాతే నిర్ణయాలు తీసుకుంటాం. కానీ ప్రస్తుతం జిల్లాల రద్దు లేదా కొత్త జిల్లాల ఏర్పాటు ప్రభుత్వ ఆలోచనలోనే లేదు" అని స్పష్టం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాను రద్దు చేస్తారంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. సింగరేణి మెడికల్ బోర్డు అంశంపై సీఎం మరింత స్పష్టత ఇచ్చారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు సింగరేణి పరీవాహక ప్రాంతంలో వేలాది కార్మిక కుటుంబాలు ఉన్నాయని గుర్తు చేశారు. కార్పొరేట్ మెడికల్ బోర్డును రద్దు చేస్తారని, వారసత్వ ఉద్యోగాలు పోతాయని కొందరు అపోహలు సృష్టిస్తున్నారని పేర్కొంటూ, అలాంటి ఆలోచనలే ప్రభుత్వానికి లేవని తేల్చారు. కార్మికుల ప్రయోజనాలకే ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి నష్టం కలిగించే నిర్ణయాలు ఎప్పటికీ తీసుకోబోమని భరోసా ఇచ్చారు. భూపాలపల్లి ప్రాంత అభివృద్ధిపై సీఎం దృఢ సంకల్పాన్ని వ్యక్తం చేశారు. కుట్రలు, తప్పుడు ప్రచారాలను ప్రజలు గుర్తించగల చైతన్యం ఈ ప్రాంతానికి ఉందని అన్నారు. భూపాలపల్లిని అభివృద్ధి పథంలో నడిపిస్తామని స్పష్టం చేశారు. అలాగే 2027లో జరగనున్న పుష్కరాల సందర్భంగా గోదావరి పరీవాహక ప్రాంతంలోని బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాలను పర్యాటక పుణ్యక్షేత్రాలుగా అభివృద్ధి చేస్తామని, అటవీ ప్రాంతాల్లో రిసార్టులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మున్సిపాలిటీల అభివృద్ధికి 6,116 కోట్ల రూపాయలు కేటాయించినట్లు సీఎం వెల్లడించారు. తెలంగాణ తొలి, మలి విడత ఉద్యమాల్లో వరంగల్ జిల్లా ప్రజలు, కాకతీయఉస్మానియా విశ్వవిద్యాలయాల పాత్రను గుర్తు చేశారు. ఈ సభలో 'సమ్మక్కసారలమ్మ జిల్లా మహిళా సమాఖ్య'కు 205 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ చెక్కును ముఖ్యమంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కిడ్నీ రోగుల సమస్యలు పరిష్కరించండి

**-ఎన్‌టీఆర్ జిల్లా బాధితుల గురించి ముఖ్యమంత్రికి సిపిఎం లేఖ**

పల్లె వెలుగు

ఎన్‌టిఆర్ జిల్లా కిడ్నీ బాధిత మండలాల్లో రోగులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, మందులు, తాగునీరు, ఆస్పత్రులు తదితర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆదివారం లేఖ రాశారు. ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరు, గంపలగూడెం, తిరువూరు, విస్సన్నపేట, రెడ్డిగూడెం, మైలవరం, జి కొండూరు, కొండపల్లి, ఇబ్రహీంపట్నం, వీరులపాడు, నందిగామ, జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు, విజయవాడ రూరల్ మండలాల్లో 2,500 మంది కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారని వివరించారు. జిల్లాలో నాలుగు డయాలసిస్ సెంటర్లు ఉన్నప్పటికీ నాలుగేళ్లలో 300 మంది ఈ వ్యాధితో మరణించారని ఆందోళన వ్యక్తం చేశారు. 15 తండాలలో గిరిజన ప్రజలు అత్యధికంగా ఉన్న ఏ కొండూరు మండలంలో సుమారు వెయ్యి మందికి పైగా కిడ్నీ పేషెంట్లు ఉన్నారని పేర్కొన్నారు. వ్యాధి ప్రారంభం నుంచి వైద్య సహాయం అందిస్తే నియంత్రించొచ్చని, దీనికోసం కిడ్నీ ఆస్పత్రి నిర్మాణం చేపట్టాలని నిపుణులు సూచించారని వివరించారు. ఈ ప్రాంతంలో కిడ్నీ ఆస్పత్రి నిర్మాణానికి ప్రభుత్వం అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. డయాలసిస్ చేస్తున్న సందర్భంలో రోగికి అత్యవసరమైతే ఐసియు అవసరం ఉంటుందని పేర్కొన్నారు. రక్తం పెరుగుదలకు ఐరన్ ఇంజక్షన్ 500 ఎంజి అవసరం ఉందని, కానీ అవి అందుబాటులో లేవని తెలిపారు. డయాలసిస్ చేస్తున్న సమయంలో రక్తం అత్యవసరంగా అవసరమవుతుందని పేర్కొన్నారు. బ్లడ్ యూనిట్ అందుబాటులో లేదని వివరించారు. రోగికి అవసరమైన సోడియం బైకార్బొనేట్ 500 ఎంజి సరఫరా లేదంటున్నారని తెలిపారు. కాబట్టి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని కోరారు. ఎ కొండూరు పిహెచ్‌సిలో ఫార్మాసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్లు లేరని, సూపర్ వైజర్లు నలుగురిలో ఇద్దరు మాత్రమే ఉన్నారని వివరించారు. డయాలసిస్ బెడ్లు ప్రస్తుతం నాలుగు మాత్రమే ఉన్నాయని వివరించారు. కావున రోగులకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. పై ఇబ్బందుల వల్ల రోగులు విజయవాడ ప్రైవేట్ ఆస్పత్రిల్లో డయాలసిస్ చేయించుకుంటున్నారని, ఆ ఖర్చు తడిపి మోపెడవుతుందని పేర్కొన్నారు. భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా ఉండటం వల్ల వ్యాధి ప్రబలుతోందని తెలిపారు. కిడ్నీ వ్యాధి నివారణకు



శుద్ధి చేసిన తాగునీరు అవసరం ఉందని పేర్కొన్నారు. వ్యాధిని అరికట్టడానికి శుద్ధిచేసిన కృష్ణానది నీటిని ఇంటింటికీ కుళాయిల ద్వారా సరఫరా చేయించాలని, దీనికోసం చేస్తున్న పనులను వేగవంతం చేయించాలని కోరారు. రోగులకు పౌష్టికాహారం కొంతకాలం అందించి నిలిపివేశారని, దీనిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బాధితుల్లో అత్యధికులు గిరిజనులు అని, అందులోనూ అతి పేదవారని పేర్కొన్నారు. గతంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతూ వైద్యం కోసం ఉన్న కొద్దిపాటి భూమిని కూడా అనేకమంది అమ్ముకున్నారని తెలిపారు. అయినప్పటికీ చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాధితో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం కనీసం ఎకరం భూమి ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

# పార్లమెంటులో కమలం కపట నాటకం

పల్లె వెలుగు

దేశాన్ని కుదిపేసే తీవ్ర పరిణామాలు జరుగుతున్నా అత్యున్నత చట్టసభ అయిన పార్లమెంటు మాత్రం వాటిని చర్చించే అవకాశం లేకుండా పోవడమే మోడీస్వామ్యం. ఈ వారం ఉభయసభల్లో ప్రకంపనాలే ఇందుకు నిదర్శనం. ప్రజాస్వామికంగా ప్రతిపక్షాలకు ఉండే చోటులేకుండా చేయడం, నయానో భయానో ప్రాంతీయ పార్టీలన్నిటినీ పోగేసుకుని సర్కారు నడిపించడం బీజేపీ, ఆరెస్సెస్‌ల ఏకైక సూత్రంగా మారింది. తమతమ నీతిబాహ్య నిర్వాకాల కారణంగా మోడీ త్రిశూల వ్యూహం ఉచ్చులో చిక్కిన చాలామంది ప్రాంతీయ పార్టీల నేతలు,వారెంత కొమ్ములు తిరిగినవారైనా నోరెత్తి అడగలేని, అనలేని పరిస్థితి. ప్రధానమంత్రి ఆయన సన్నిహిత వలయంలోని అరడజను మంది పార్లమెంటులో పద విన్యాసాలు చేస్తుంటారు. సూక్తులు వల్లిస్తుంటారు. సభలో ఏదైనా తేడా వస్తే నిబంధనల చక్రం అడ్డువేయడానికి తమ వారినే పీఠాలపై కూచోబెడుతుంటారు గనక సమస్యేమీ వుండదు. మోడీ లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా మాటున దాక్కున్నారని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యకు అర్థమదే. ప్రజల సభ, పెద్దల సభ అన్న తేడా లేకుండా ఈసారి రెండుచోట్లా ప్రతిపక్ష నాయకులకు మాట్లాడే అవకాశం నిరాకరించడం ఇందుకు పరాకాష్ట.క్యాబినెట్ హోదాతో రాజ్యాంగబద్ద పదవిలోని వారికే అవకాశం ఇవ్వకపోతే ఇక ఇతర ప్రతిపక్షాలకు ఏముంటుంది? సమాన గౌరవంతో నడవాల్సిన ప్రతిపక్షాన్ని బొత్తిగా బేఖాతర్ చేశాక ఇక ఆ చర్చలకూ సభల్లో ప్రజాస్వామ్యం ఏం మిగులుతుంది? లోగుట్టు ఏంటి? వాస్తవానికి సభల్లోనే కాదు, మొత్తంగా దేశ వ్యవహారాల నిర్వహణపైనే ఈ సందేహం చాలామందికి కలిగింది.నిరసనా వ్యక్తమైంది, ఇంకా చెప్పాలంటే దేశవ్యవహారాలే గాక అంతర్జాతీయ సంబంధాల్లోనూ ఇష్టా రాజ్యమైంది. హఠాత్తుగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారత దేశంతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టిఎ) కుదిరిందని తన స్వంత వేదిక ట్రూత్ నుంచి ప్రకటించారు. వెంటనే ప్రధానమంత్రి 140 కోట్ల భారతీ యుల తరపున తన ప్రియమైన గొప్ప స్నేహితుడు ట్రంప్‌కు కృతజ్ఞతలు తెలిపి పరవశించిపోయారు. చర్చలు ఎక్కడ జరిగాయో ఎవరు చేశారో ట్రంప్‌కు ఇద్దరి తరపున ఏకపక్షంగా ప్రకటన చేసే అధికారం ఎవరిచ్చారో తెలియదు! ఈ చర్చల తర్వాత ఇండియా రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపేస్తుందని కూడా అమెరికా అధ్యక్షుడే ప్రకటిస్తారు. వెనిజులాలో తాము దుర్మార్గంగా చేజిక్కించుకున్న చమురునే ఇండియా తీసుకుంటుందని కూడా చెప్పేస్తారు. 2025 ఏప్రిల్ నుంచి ఇరుదేశాలు మాట్లాడుతున్నా కుదరని డీల్ ఇలా ఆగమేఘాల మీద ఎలా కుదిరింది? మోడీ తనను సంతోషపెట్టడానికి చాలా చేశారు గానీ, ఇంకా చేయాలని ట్రంప్ మాట్లాడ్డం, ఆయన తమ అధ్యక్షుడికి ఒక్క ఫోన్‌చేస్తే అంతా అయిపోతుందని అమెరికా అధికా రులు షరతు పెట్టడం భారతదేశ ఆత్మగౌరవానికే భంగకరంగా పరిణమించింది. ఇప్పుడేమో బర్రెను చెరువులో పెట్టి బేరమాడినట్టు ఏమీ బయట పెట్టకుండా ట్రంప్ ఒకపోస్టు పెట్టగానే మోడీ ధన్యోస్మి అనడం ఆ షరతుకు లోబడటమే కాదా?ఈ విధంగా లోబడి పోవడమే పెద్ద దౌత్యనీతిగా చిత్రిస్తూ మోడీ ట్రంప్‌ను దారికి




తెచ్చేసినట్టు బడామీడియా బాజాబజంత్రీలు అందుకోవడం మరీ వింతకదా? పార్లమెంటుకు తెలియకుండానే.. దేశ అత్యున్నత శాసనవ్యవస్థ పార్లమెంటు సమావేశాలు జరుగుతుండగా, సభకు తెలియకుండా అమెరికా అధ్యక్షుడి ప్రకటనద్వారా వాణిజ్య ఒప్పందం గురించి అదీ అసంపూర్ణంగా తెలుసుకోవడం కంటే దాన్ని కించపర్చడం ఏముంటుంది? ఆ తర్వాత కూడా మోడీ ముందు ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాట్లాడారు. సభలో వాణిజ్యశాఖామంత్రి పీయుష్ గోయల్ అరకొర ప్రకటన చేసి మమ అనిపించారు. బయటమాత్రం ఆయనా రెచ్చిపోయి పొగిడేస్తున్నారు. దీనికన్నా ముందు ఈయుతో కుదర్చుకున్న ఒప్పందమే నష్టదాయకంగా వుంటే గొప్ప వరప్రసాదమన్నట్టు చిత్రించారు. అమెరికాతో ఒప్పందం సంగతి అంతకంటే ఘోరం.వ్యాపారస్తుడు ఏదైనా అమ్మాలనుకుంటే ముందు రేటు అమాంతం పెంచి తర్వాత పదో పరకో తగ్గించి పెద్ద రిబేట్ డిస్కౌంట్ ఆఫర్ అంటాడు. ట్రంప్ ఇష్టానుసారం టారిఫ్‌లు పెంచేసి దాంట్లో కొంత తగ్గించాననగానే మురిసిపోవడం అవివేకమే. 2025 ఏప్రిల్‌లో జరిగిన సీపీఐ(ఎం) మహాసభ ఈ ఒప్పందం నష్టదాయకమని హెచ్చరిస్తూ తీర్మానమే ఆమోదించింది. వ్యవసాయానికి దానివల్ల కలిగే నష్టాలనూ వెల్లడించింది. ఇప్పటికే మన రైతాంగం అవస్తలు చూస్తున్నాం. ఈ స్థితిలో అమెరికా ఉత్పత్తులు దిగిపోతే ఎలా వుంటుందో ఊహించుకోవలసిందే. దాంట్లో వ్యవసాయానికి రక్షణ కల్పించామని చెబుతున్నారు గాని దాన్ని ఎవరూ పెద్ద విశ్వసించడం లేదు. మార్చిలోనో, ఏప్రిల్‌లోనో ఒప్పందం పూర్తయ్యేలోగా మరెన్ని షాకులిస్తారో ఎవరు చెప్పగలరు? అమెరికాకు డెబ్బయి శాతం ఎగుమతులు చేసే కెనడా మెక్సికో వంటి దేశాలే ఒక పట్టాన ఒప్పుకోవడం లేదు గానీ మోడీ సర్కారు మాత్రం మహా హడావుడిగా లోబడిపోయింది. వెంటనే అమెరికానుంచి 500 బిలియన్ డాలర్ల అమెరికా దిగుమతులను అనుమతించాలి. వారి సరుకులపై టారిఫ్ సున్నా శాతానికి తగ్గించాలి.మనపైన మాత్రం పద్దెనిమిది శాతం భరించాలి. అందుకే దీన్ని అసమతుల్య ఒప్పందం అంటున్నారు. టెక్స్‌టైల్స్ వంటి వాటి ఎగుమతులకు అవకాశం వస్తుందని ఊరిస్తున్నారు గానీ ఆ మేరకు మన ఫార్మా వంటివాటికి కలిగే తీవ్రనష్టం మాటేంటి?పార్లమెంటు ముందు ఈ వివరాలన్నీ మాట్లాడకుండా దాటేసి దాగుడు కోసం అదానీ కంపెనీ ముడుపుల గురించి అమెరికా కోర్టు నోటీసునివ్వడం, ఎపిస్టిన్ టేపుల్లో మోడీ, అనిల్ ఈ చెబుతున్న దానిపై నిగూఢ నిశ్శబ్దం. నరవాణే పుస్తకం సాకుతో.. పార్లమెంటులో ఇవన్నీ చర్చకు రాకుండా చేయడానికే మోడీ బృందం అడుగడుగునా ఆటంకాలు కల్పించింది.ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చైనాతో డోక్లామ్, గల్వాన్ ఘర్షణలపై మాజీ ప్రధాన సైన్యాధికారి జనరల్ నరవాణే రాసిన జ్ఞాపకాలను చదవి వినిపించడం మహాపరాధమని అమిత్ షాతో సహా కేంద్రమంత్రులు గగ్గోలు పెట్టారు. భారత-చైనా సరిహద్దు సంఘర్షణలు దురదృష్టకరమైనవనీ, వాటిని సంప్రదింపులతో పరిష్కరించుకోవాలని ఎప్పుడూ అనుకుంటున్నదే, ఇటీవల ఆ విధమైన చొరవలో ప్రగతి కనిపిస్తున్నది కూడా. అయితే 2020లో ఈ ఘర్షణ జరిగినప్పుడు మోడీ ప్రభుత్వం, అంతకుమించి సంఘ పరివార్,వారి మీడియా ఉద్వేగాలు పెంచినతీరు అందరికీ గుర్తుంది. కానీ, లోపల వాస్తవాలు వేరన్నది నరవాణే చెబుతున్న వాస్తవ చరిత్ర. ఆయన కన్నా ముందు సైన్యాధికారిగా పనిచేసిన బిపిన్ రావత్ జ్ఞాపకాలు వెలువడ్డాయి, వాటిని ఆవిష్కరించే సందర్భంలోనే ఎవరో ప్రచురణకర్తలు అడిగితే నవరాణే రాశారు. ఇప్పటికి సైన్యాధికారులు రాసిన 35 పుస్తకాలు ప్రచురితమైనాయి గనక అదేమీ నిషేదం కాదు.ఈయన చెప్పే సంగతులు తమ గొప్పలకు అనుకూలంగా లేవు గనకే కేంద్రం అడ్డుపుల్ల వేసింది. దాంతో ఆయన కల్పనాకథగా నవల విడుదల చేశారు. నేరుగా ఆయన జ్ఞాపకాలు కూడా కారవాన్ మాసపత్రికలో వచ్చాయి. అంటే ఇప్పటికే ప్రజల చేతుల్లోకి వచ్చిన సమాచారాన్ని రాహుల్‌గాంధీ చదవకూడదని సీనియర్ మంత్రులతో పాటు సభాపతి కూడా అడ్డుపడ్డారు, రెండు రోజుల సభను వాయిదాలు వేశారు. దీనికి పోటీగా ఒకనాటి బోఫోర్స్ కుంభకోణం పుస్తకాన్ని పోటీకి తెచ్చారు. ఇటు అమెరికా ఒప్పందం హడావుడి, అటు చైనాతో సంఘర్షణ సమయంలో మోడీ తీరు వీటిపై చర్చను అడ్డుకోవడం తప్ప ఇందుకు మరో కారణం లేదు. రాహుల్ ఏం చెబుతారు, దాంతో ఏకీభవించడం లేకపోవడం తర్వాత. రాజ్యసభలో ఆక్రోశం..ఇదే కోవలో మరుసటి రోజు జరిగింది మరింత దారుణం.ప్రతిపక్ష మహిళా ఎంపీలు లోక్‌సభలో ప్రధాని స్థానం ముందు నిల్చుని నిరసన తెలిపారట. ఆ సమయంలో ప్రధాని లేరనేది ఇక్కడ ప్రత్యేకంగా చెప్పాలి.ఆ స్థానం అధికార పక్షంవైపు ముందు వరసలో వుంటుంది,(ట్రెజరీ బెంచెస్) కనక అక్కడ నిలుచోవడమే గాని లేని ప్రధానిని అడ్డుకోవడమేమిటి? ఆ పేరుతో పాలకపార్టీ రచ్చ చేయడ మేమిటి? ఆ రచ్చలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానంపై ప్రధాన ప్రసంగం రద్దు కావదమేమిటి? ఇవన్నీ ఒక పథకం ప్రకారం జరిగినవే. ప్రధానికి నిరసన తెలుపాలనుకుంటున్నట్టు తనకు తెలిసింది గనకనే సభను వాయిదా వేశానని స్పీకర్ విచిత్రమైన వివరణ ఇచ్చారు. దీనితర్వాత రాజ్యసభలోనూ ఇదే తంతు. ప్రతిపక్షనాయకుడికే మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడంపై రాజ్యసభ ప్రతిపక్ష నేతగా మల్లికార్జున్ ఖర్గే ప్రస్తావన చేస్తే మరోసభ విషయాలు ఇక్కడ మాట్లాడకూడదంటూ అడ్డుతగిలారు చైర్మన్ ఈ ధోరణిని నిరసిస్తూ ప్రతిపక్షాలన్నీ వాకౌట్ చేశాక రాజ్యాంగ పరంగా ఇబ్బంది రాకుండా మోడీ రాష్ట్రపతి ప్రసంగంపై మాట్లాడారు. తమ గుజరాతీ అయిన గాంధీ ఇంటిపేరు దొంగిలించారనే అర్థరహిత ఆరోపణ నుంచి డిఎంకె, సీపీఐ(ఎం) నడిపే రాష్ట్ర ప్రభుత్వాల వరకూ అనేక విధాల దాడి చేశారాయన. నెహ్రూ, ఇందిర ప్రజలను సమస్యలుగా భావించారని తిట్టిపోశారు.

## నేడు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం "రద్దు

**-కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :



ఫిబ్రవరి 09 వ తేది సోమవారం ఉదయం 10:30 నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించే ఈ కాన్ఫరెన్స్ లో మంత్రులు,జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, హెచ్‌ఓడిలు సెక్రటరీల కాన్ఫరెన్స్ కారణంగా " ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ను " రద్దు చేస్తున్నట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా ఎస్పీ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక " కార్యక్రమానికి రావొద్దని, జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని కర్నూలు ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు

**-చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.**

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :



కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## లార్వేన్స్ స్కూల్ లో సైన్స్ ఫెర్,

**-విద్యార్థి దశనుండే సృజనాత్మక పై పదును పెట్టడానికి విద్య వైజ్ఞానిక ప్రదర్శనలు**

**-ప్రిన్సిపాల్ భవాని సురేందర్ రెడ్డి**

పల్లె వెలుగు దినపత్రిక.




కీసర : విద్యార్థులకు పాఠశాల దశ నుంచే సృజనాత్మక పై పదును పెట్టడానికి విద్య వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయనీ కీసర లార్వేన్స్ ప్రిన్సిపాల్ భవాని సురేందర్ రెడ్డి అన్నారు. కీసర లార్వేన్స్ స్కూల్ లో సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలు కొనసాగాయి.సైన్స్ ఫెయిర్ లో కమ్యూనిటీ హెల్త్ అండ్ ఎన్విరాన్‌మెంట్, పర్యావరణ అంశాలు, జాతీయ వనరులు, మానవాళి మనుగడ, ఆరోగ్యం, ప్రజల శ్రేయస్సు, స్వచ్ఛమైన నీరు, శానిటేషన్ అంశాలపై విద్యార్థులు సరికొత్త ఆవిష్కరణలు చేశారు. విద్యార్థులు తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు. ఈ ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపాల్ అభినంధించి బహుమతులు అందచేశారు. రేపటి తరాన్ని తయారు చేయడం కోసం ఈ సైన్స్ ఫెయిర్ ఎంతో దోహదపడుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.ఇ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ భవాని సురేందర్ రెడ్డి,ఉపాధ్యాయులు నాగలక్ష్మి, మీనా, మహేశ్వరి, అఖిల, ఉమాదేవి, పల్లవి, మౌనిక,రాణి, మనోదా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.?

## కల్వకుర్తి మున్సిపాలిటీలో కాంగ్రెస్ ప్రచారం జోరు

**- గెలుపు దిశగా 19వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మహమ్మద్ సోఫీ**

కల్వకుర్తి ఫిబ్రవరి 08 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):



కల్వకుర్తి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. 19వ వార్డు ఇన్చార్జిగా వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఆదివారం ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ సోఫీ చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ..ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, బొల్లంపల్లి సర్పంచ్ ప్రసాద్ గౌడ్, పురుషోత్తం చారి, ఎండి రషీద్, పడాల వెంకటేష్, వెల్దండ మండల యూత్ ప్రెసిడెంట్ మట్ట భరత్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లె వెలుగు

సోమవారం 09-02-2026

## పోలింగ్ సందర్భంగా ప్రచార కార్యక్రమాలపై నిషేధం

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 8,పల్లె వెలుగు




మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరిస్తూ మున్సిపల్ ఎన్నికలు జరుగనున్న ములుగు పట్టణంలో ఈ నెల 09వ తేదీ సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని, ఎన్నికలు ముగిసేంత వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో పై పట్టణాలలో ఎవరు కూడా బహిరంగ ఎన్నికల ప్రచారం చేయరాదని అన్నారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, ఎం.సి.సి బృందాలు, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ఈ నెల 9వ తేదీ సోమవారం సాయంత్రం 5.00 గంటల నుండి 11వ తేదీ పోలింగ్ ముగిసేంత వరకు మద్యం షాపులను, కల్లు దుకాణాలను మూసివేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను పురస్కరించుకుని ఈ నెల 13న కూడా మద్యం, కల్లు దుకాణాలు మూసివేయాలని, కౌంటింగ్ ముగిసేంత వరకు డ్రై డే అమలు లో ఉంటుందని తెలిపారు.

## బాలల భవితకు భరోసా బాలోత్సవాలు

**-4000 మంది విద్యార్థులతో వేడుకలు**


**-ఆకట్టుకున్న సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శనలు**

ఒంగోలు సిటీ,పల్లె వెలుగు



బాలల భవిష్యత్తు కోసం బాలోత్సవం పేరున పలు విజ్ఞానదాయకమైన కార్యక్రమాలు నిర్వహించడం అభిలషణీయమని పలువురు పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలులోని పివిఆర్ గ్రౌండ్స్‌లో ప్రకాశం బాలోత్సవం తృతీయ పిల్లల పండగ ఆనందోత్సాహాల నడుమ ఆదివారం ఘనంగా జరిగింది. జిల్లా నలుమూలల నుంచి సుమారు 4,000 మంది విద్యార్థులు తరలివచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు విజ్ఞానం అవసరమన్నారు. ఆ విజ్ఞానాన్ని వెలికితీసేందుకు మూడేళ్లుగా కృషి చేస్తోన్న బాలోత్సవ కమిటీ నిర్వాహకులను అభినందించారు. మేయర్ సుజాత మాట్లాడుతూ ప్రకాశం బాలోత్సవం ప్రకాశం జిల్లా ప్రగతికే కాదు, దేశ అభ్యున్నతికి దోహదపడుతుందన్నారు. ఎనిమిది వేదికలపై నిర్వహించిన లఘునాటికలు, జానపద నృత్యాలు, ఏకపాత్రలు, కోలాటం, సైన్స్ ఎగ్జిబిషన్, చిత్రలేఖనం, మట్టితో బొమ్మలు, పలు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. తొలుత జాతీయ జెండాను టంగుటూరు మండల విద్యా శాఖాధికారి టి.బాలాజీ, ప్రకాశం బాలోత్సవం జెండాను బాలోత్సవ కమిటీ అధ్యక్షులు బండారు లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. అమరావతి బాలోత్సవం కార్యదర్శి యువి రామరాజు, యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, బాలోత్సవ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ డి.వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శి కె సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ ఎస్.రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణ విధానాలతో దళిత, గిరిజనులకు నష్టం



(విశాఖపట్నం) పల్లె వెలుగు :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రైవేటీకరణ విధానాలతో దళిత, గిరిజనులకు తీవ్ర నష్టం కలుగుతుందని పలువురు వక్తలు అన్నారు. ఉత్తరాంధ్ర జీవనాడి అయిన వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటుపరమైతే ఎంతో మంది జీవనోపాధి కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్), విశాఖ జిల్లాలోని దళిత, గిరిజన సామాజిక సంఘాలు, పబ్లిక్ సెక్టార్ ఎస్సి, ఎస్టి అసోసియేషన్ల ఆధ్వర్యంలో విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఆదివారం నిరసన దీక్ష జరిగింది. కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుకోటి చిరంజీవి అధ్యక్షతన జరిగిన దీక్షలో ముఖ్య వక్తగా హాజరైన సిఐటియు జాతీయ కౌన్సిల్ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వాల ప్రైవేటీకరణ విధానాల వల్ల ఉపాధి అవకాశాలు రోజు రోజుకూ తగ్గిపోతున్నాయన్నారు. 11 సంవత్సరాల నుంచి ప్రభుత్వ రంగ పరిశ్రమలలో రిక్రూట్‌మెంట్లు లేవన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే బడుగు, బలహీన వర్గాలు తీవ్రంగా నష్టపోతాయని తెలిపారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు సామాజిక సంఘాలు కలిసిరావడం ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమానికి మరింత బలం చేకూరుతుందన్నారు.

# కాకతీయుల చరిత్రకు సాక్షిగా చందుపట్ల

ఫిబ్రవరి 8,పల్లె వెలుగు

నల్లగొండ జిల్లా నకిరేకల్ జాతీయ రహదారి నుంచి కేవలం ఐదు కిలోమీటర్ల దూరంలో చారిత్రక చందుపట్ల గ్రామం ఉంది. ఒకవైపు సెలయేరు, మరో వైపు రాసముద్రం చెరువు, పచ్చని పొలాల మధ్య కొలువైన అందమైన పల్లె చందుపట్ల. ఈ ఊరుకు చారిత్రక నేపథ్యంతో పాటు చరిత్రతో విడదీయలేని అనుబంధమూ ఉంది. కాకతీయ ధీరవనిత, సాహసానికి మారు పేరైన రుద్రమ అమరత్వం పొందిన నేల ఇది. ఆమె మరణానికి ధ్రువీకరణగా శిలా శాసనమూ ఇక్కడ కొలువై ఉంది. చందుపట్ల శాసనమై.. చరిత్రకు ఆనవాలై వేనోళ్ల కీర్తింపబడుతోంది. చారిత్రక రా సముద్రం ఉన్నది కూడా ఈ ఊరిలోనే. వరంగల్ కేంద్రంగా పరి పాలన సాగించి 80 ఏండ్ల వయసులో శతృసైన్యం పైకి కత్తి దూసి కదనరంగంలో కన్నుమూసింది. కాకతీయ వీరవనిత రాయగజకేసరి రాణి రుద్రమదేవి వీరమరణాన్ని ధృవీకరిస్తున్నది. చందుపట్లకు ఆ పేరు ఎలా వచ్చింది. ప్రస్తుతం గ్రామంలో ఉన్న వాగు, చెరువు ప్రాంతమంతా నాడు చంద్ర చెట్లు ఎక్కువగా ఉండేవట. వాటిని కొట్టేసి చిన్న గ్రామాన్ని నిర్మించారు. ప్రస్తుతం రాణి రుద్రమదేవి శిలాశాసనం ఉన్న ప్రాంతంలోనే ఆనాడు గ్రామం ఉండేది. రాను రాను ముందుకు విస్తరించారు. రుద్రమదేవి మరణ శాసనంలో చంద్రుపట్ల అని రాసి ఉంది. తర్వాత కాలంలో సంద్రుపట్ల, సందు పట్ల, చివరికి చందుపట్లగా మారింది. నేటికి ఈ గ్రామంలో సంద్ర ఇంటి పేరున్న వాళ్లున్నారు. చారిత్రక ఆనవాళ్లు ఎన్నెన్నో...చందుపట్ల గ్రామంలో బృహత్ శిలాయుగం నాటి రాకాసిగూళ్ళు అనేకం ఉన్నాయి. ఈ గ్రామ పరిధిలోని పాదూరి వారి గూడెం, కందిమల్ల వారి గూడెంలో క్రీస్తు పూర్వం 1000 సంవత్సరాల క్రితం నాటి ఇనుప యుగపు సమాధులు ఉన్నాయి. 3 వేల ఏండ్ల నాటి (బృహత్ శిలా యుగపు నాటి) స్మారక శిల ఇక్కడ ఉంది. ఈ శిల ఎండాకాలంలో ఎరుపు రంగులోకి మారుతుండటం వల్ల దీనిని నెత్తుటి స్తంభం అని కూడా పిలుస్తారు. ఈ స్థంభం భూమి లోపల 6 అడుగులు, భూమి మీద 11 అడుగుల ఎత్తు, 8 అడుగుల వెడల్పు, 6 అంగుళాల మందం ఉన్న నెత్తుటి స్తంభం. ఇనుప యుగపు తెగ నాయకునికి గుర్తుకు నిలయమని చెప్తుంటారు. రుద్రమ మరణ శాసనం పక్కనే అలనాటి సోమనాథ దేవాలయం నేడు గ్రామదేవతల ఆలయంగా పూజలందుకుంటోంది. గ్రామం మధ్యలోని గణపతి దేవాలయం, దాని సమీపంలోని గుర్రంపై స్వారీ చేస్తున్న రుద్రమదేవి రాతి విగ్రహాలు కాకతీయ శిల్పకళా వైభవానికి ప్రతీకలు. శిథిల దశలో ఉన్న గణపతి దేవాలయానికి ఇటీవల విగ్రహ పునఃప్రతిష్ట చేసి అద్భుతమైన ఆలయాన్ని నిర్మించారు

పోరుగడ్డకు దండాలు.. నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలంలోని ఈ ఊరి మట్టిలో ఇంకా పౌరుషాగ్ని కణకణమంటుంది. అక్కడి గాలిలో అణువణువునా వీరత్వం నిండి ఉంటుంది. స్వాతంత్ర్యోద్యమ జాడలు, తెలంగాణ సాయుధ పోరు ఆనవాళ్లు అడుగడుగున కనిపిస్తాయి. అంతకుమించి చారిత్రక నేపథ్యమూ ఉంది. అసమాన ధైర్య సాహసాలతో శత్రువుల గుండెల్ని చీల్చిన రాణీ రుద్రమదేవి ఆఖరి రక్తపు బొట్టు చిందించిందిక్కడే. 1289 సంవత్సరం నవంబర్ 27న చందుపట్ల గ్రామంలో జరిగిన యుద్ధంలో రుద్రమ మరణించింది. నకిరేకల్ నుంచి చందుపట్ల గ్రామంలోకి ప్రవేశించగానే నాలుగు అడుగుల గద్దెపై కొలువైన ఈ చారిత్రక శాసనం స్వాగతం పలుకుతుంది. ఈ శాసనం 1957లో బయటపడింది. 1987లో ప్రఖ్యాత చరిత్రకారుడు పరబ్రహ్మశాస్త్రి శిలాశాసనంపై అనేక పరిశోధనలు జరిపి ఈ విషయాన్ని నిర్ధారించారు. ఇటీవల దొరికిన మెడిమెకల్ శాసనం కూడా చందుపట్ల శాసనం తిరుగులేనిదని బలప రుస్తున్నట్లు చరిత్రకారుడు డాక్టర్ ద్యావనపల్లి సత్యనారాయణ నిర్ధారించారు. ఔరంగ జేబు పాలన కాలం నాటి నాణెలు కూడా ఇక్కడ లభించాయి. శాసనంతోనే వెలుగులోకి వచ్చిన చరిత్ర గ్రామ శివారులో ఉండే రా సముద్రం రుద్రమ కాలంలో తోడించిందేననిడ ఇక్కడి నుండే శత్రుసేనలను ఓడించేందుకు వ్యూహం పన్నేవారని అంటుంటారు. వీటన్నింటినీ సూచిస్తూ రుద్రమ సేనాని పువ్వుల ముమ్మడి చేయించిన త్రిపురాంతక శాసనం ఉందని అంటుంటారు. కాయస్థ అంబదేవుని వల్ల రాణి రుద్రమ హతమైనట్లు, 'సర్వాన్ ఆంధ్ర మహీపత్రస్ ఉత్వ రణముఖే యశోద్దెవాన్' అని ఆ శాసనంలో పేర్కొన్నారు. ఈ శాసనాన్ని గ్రామంలోని కొందరు ఔత్సాహికులు శిలా శాసనమని గుర్తించి 2003 నవంబర్ 27న గద్దెపై ప్రతిష్టించారు. ఇక్కడ చెప్పుకోవాల్సిన మరో ముఖ్య విషయమేంటంటే.. రుద్రమతో సహా ఇతర కాకతీయ రాజులు ఈ గ్రామం నుంచి శ్రీశైలంకు వెళ్లేవారట. ఈ ఊరి గుండా నేరుగా శ్రీశైలానికి రహదారి ఉండేదంటుంటారు. పిల్లలమర్రి, ఇనుపాముల, చందుపట్ల, పానగల్లు పట్టణాల మీదుగా కాకతీయ రాజుల పయనం సాగేదని అక్కడ కనిపించే శిథిలమైన రోడ్లు ఇతర కట్టడాలు సూచిస్తున్నాయని చరిత్రకారులు చెప్తున్నారు. యువజన సంఘం కృషితో రుద్రమ విగ్రహం.. రుద్రమదేవి శివసాయిజ్యం పొందడాన్ని ధ్రువీకరిస్తున్న శాసనం వెలుగులోకి తేవడానికి చందుపట్ల గ్రామంలోని వివేకానంద యువజన మండలి కృషి చాలా ఉంది. అప్పటి కలెక్టర్ పురుషోత్తంరెడ్డి రూ.80 వేలు సహాయం చేయడంతో ఒక గద్దె నిర్మించారు. గ్రామస్థుల సహకారంతో ఆరున్నర లక్షల




రూపాయలతో రుద్రమదేవి కాంస్య విగ్రహాన్ని తయారు చేయించారు. 10 అడుగుల ఎత్తు, 7 క్వింటాళ్ల బరువుతో ఈ విగ్రహాన్ని రూపొందించారు. గ్రామస్థుల కష్టానికి ఫలితంగా ప్రతిష్టకు నోచుకున్న శాసనం వివరాలు దూరవిద్యను అభ్యసించే ఎంఏ తెలుగు విద్యార్థులకు ప్రథమ సంవత్సరంలో పాఠ్యాంశంగా చేర్చారు. దీనిని ప్రతిష్ఠ చేసిన తర్వాత ఎంఏ తెలుగులో, ఇంటర్మీడియట్ చరిత్రలో, ఏడో తరగతి చరిత్రలో సైతం చందుపట్ల శాసనం పాఠ్యాంశంగా చేర్చేలా పాఠ్యప్రణాళిక సంఘం వారిని ఒప్పించి చేర్పించారు. మొదటి సంత చందుపట్లలోనే.. నకిరేకల్ పట్టణంలో నాడు 9వ జాతీయ రహదారి నిర్మించక ముందు చందుపట్ల గ్రామంలోని సంత నిర్వహించేవారు. ఆ గ్రామంలో నాగుల బావి నుండి మర్రూరు గ్రామ బాట వరకు ఉన్న వీధికి ఇరువైపులా దుకాణాలు, వ్యాపార సంస్థలు, ఎడ్ల బండ్లు, జనంతో కిక్కిరిసేది. ఇప్పటికీ ఆ బజారును అంగడి బజార్ అని పిలుస్తారు. చుట్టుపక్కల 10 గ్రామాలకు చెందినవారు ఏ వస్తువు కావాలన్నా చందుపట్లకు వచ్చేవారట. ఎందరెందరో ప్రముఖులు.. నాటినుండి నేటి వరకు చందుపట్ల గ్రామాన్ని ఎందరెందరో ప్రముఖులు సందర్శించారు. స్వామి రామానంద తీర్థ, వినోబా బావే, రావి నారాయణరెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య, నీలం సంజీవరెడ్డి, వెదిరే రామచంద్రారెడ్డి, గవ్వ సోదరులు సందర్శించారు. 1952-1961 మధ్య కాలంలో సర్పంచ్‌గా రాఘవాచార్యులు ఉన్నారు. పాఠశాల భవన నిర్మాణ శంకుస్థాపనకు అప్పటి ముఖ్య మంత్రి బూర్గుల రామకృష్ణారావు విచ్చేశారు. పాఠశాల భవనాన్ని ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ప్రారంభించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ కాకతీయుల కాలంనాటి రాసముద్రంలో పూడిక తీతకు రూ. 2.50 కోట్లు కేటాయించారు. ఆ కార్యక్రమానికి కెసిఆర్ హాజరై ఈ గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా ప్రకటించి ప్రతి సంవత్సరం కాకతీయ ఉత్సవాలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఇంతటి ప్రాముఖ్యత గల చందుపట్ల గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దితే అన్ని రంగాలలో అభివృద్ధి చెందడంతో పాటు రుద్రమదేవి చరిత్ర తెలంగాణకు మణి మకుటంగా నిలుస్తుంది.

# సమ్మక్క ది గ్లోరీ ఆఫ్ మేడారం-అడవి అర్థం కాని చిక్కు ముడి

ఫిబ్రవరి 8,పల్లె వెలుగు

స్వేచ్ఛ.. అక్కడ నివసించే ఆదివాసీలకు ప్రకృతి ప్రసాదించిన వరం. ఋతువులు మారినా ఎన్ని ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా, గుట్టు చప్పుడు లేకుండా కలిసికట్టుగా జీవిస్తుంటారు. అడవి ఉత్పత్తులను సేకరించి వాటిని అమ్ముకుని జీవనం సాగిస్తుంటారు. తమకు హాని చేసేవాళ్ళను వదలరు, తమకు సహాయం చేసిన వాళ్ళ కోసం ప్రాణం ఇవ్వడానికైనా సిద్ధపడతారు. తమకు అండగా నిలబడి పోరాటం చేసి అసువులు బాసిన వాళ్ళను దేవుళ్ళు, దేవతలను చేసి పూజిస్తారు. 'సమ్మక్కది గ్లోరీ ఆఫ్ మేడారం' అన్న ఉప శీర్షికతో కన్నెకంటి వెంకటరమణ ఒక పుస్తకాన్ని వెలువరించారు. 1994 వ సంవత్సరం నుంచి దాదాపు పదమూడేళ్ళు ములుగు డివిజన్ పీఆర్‌ఓగా పనిచేసినప్పుడు మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు సంబంధించి తన అనుభవాలను వ్యాసాలుగా రాసి సంకలనంగా ఆవిష్కరించారు. ఈ పుస్తకంలో సమ్మక్క, సారలమ్మ జాతర విశేషాలు, జాతర సమయంలో అక్కడ నిర్వహించే క్రతువులను చాలా లోతుకి వెళ్ళి కూలంకుష అధ్యయనంతో, పరిశోధన చేసి రాసాడు. అసలు ఈ సమ్మక్క, సారలమ్మలు ఎవరు అని చరిత్రలోకి వెళితే వాళ్ళూ మనలాగే మనుషులే. అయితే వీళ్ళు ఎలా దేవుళ్ళు, దేవతలు అయ్యారంటే మనం సమ్మక్క, సారలమ్మ చరిత్ర తెలుసుకోవల్సిందే. వేయి సంవత్సరాల క్రితం మేడారం ప్రాంతాన్ని మేడరాజులు పరిపాలించేవారు. వీళ్ళు కాకతీయులకు సామంతులుగా ఉండేవారు. మేడ రాజ్యానికి సామంత రాజు పగిడిద్దరాజు. ఈయన భార్య సమ్మక్క. వీరికి ముగ్గురు సంతానం.




సారలమ్మ, నాగులమ్మ, జంపన్న సారలమ్మ భర్త గోవిందరాజు. మేడరాజ్యంలో ఒకానొక సమయంలో నాలుగేళ్ల పాటు తీవ్ర కరువు కాటకాలు రావడంతో ప్రజలు పన్నులు కట్టలేక, సామంత రాజులు కాకతీయులకు కప్పం చెల్లించలేదు. కాకతీయులు కప్పం చెల్లించలేదని కోపంతో మేడరాజ్యంపై యుద్ధానికి దిగారు. మేడరాజులైన పగిడిద్దరాజు, నాగులమ్మ, జంపన్న, సారలమ్మ, గోవిందరాజులు కాకతీయులపై వీరోచిత పోరాటం చేసి, వీర మరణం పొందారు. కాకతీయ సైన్యం చేతిలో చనిపోవడం ఇష్టం లేక జంపన్న సంపెంగ వాగులోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పటి నుంచి ఆ వాగు జంపన్న వాగు అయ్యింది. తన కుటుంబ సభ్యులందరూ చనిపోయారన్న వార్త తెలుసుకున్న సమ్మక్క పరాశక్తి అవతారమెత్తి యుద్ధ రంగంలోకి దిగి, కాకతీయ సైన్యాన్ని ధైర్యంగా ఎదుర్కొంది. ఓటమి తప్పదని తెలుసుకున్న కాకతీయ సైన్యం ఆమెను వెన్నుపోటు పొడిచింది. అది గ్రహించిన సమ్మక్క యుద్ధం నుంచి వైదొలిగి మేడారానికి ఈశాన్యంలో ఉన్న చిలుకల గుట్ట వైపుకు వెళ్లి అదృశ్యం అయ్యింది. అక్కడి నెమలిమినార చెట్టు వద్ద సమ్మక్క కుంకుమ భరణి మాత్రం దొరికింది. ఆ భరిణెను సమ్మక్క గుర్తుగా తెచ్చి దానికి పూజలు చేయడం అక్కడి ఆదివాసీల ఆనవాయితీడ..ఇదీ చరిత్ర..సారలమ్మ, సమ్మక్క, గోవింద రాజులు, పడిగిద్దరాజు లను కన్నెపల్లి, కొండాయి, పూనుగుండి, చిలుకల గుట్ట గ్రామాల నుంచి మేడారం గద్దెల వరకు తీసుకువచ్చే ఊరేగింపును, ఆయా గ్రామాల ప్రజలు భక్తి శ్రద్ధలతో చేసే పూజలను అద్భుతంగా వివరించాడు వెంకటరమణ. తమ ప్రజల కోసం కాకతీయ రాజులను ధిక్కరించి, వారితో పోరాటం చేసి వీరమరణం పొందిన సమ్మక్క సారలమ్మలకు ఆదివాసీలు తమ గుండెల్లో గుడి కట్టారు. జాతరలో జరిగే ఒక్కొక్క క్రతువు మూలాల్లోకి వెళ్ళి పూర్తి సమాచారాన్ని సేకరించి ఈ పుస్తకంలో పొందుపరిచాడు వెంకట రమణ. జంపన్న వాగుపై వంతెన నిర్మాణంలో అప్పటి కలెక్టర్ తీసుకున్న చొరవ, వంతెన నిర్మాణాన్ని అడ్డుకోవాలని చూసిన వాళ్ళను ఆ గ్రామాల మహిళలు ఎదురుతిరగడం, కుంభమేళను తలపించే సమ్మక్క సారలమ్మ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు తీసుకునే జాగ్రత్తలను, ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే ప్రతి అంశాన్ని అక్షరీకరించాడు వెంకటరమణ. కనుమరుగవుతున్న సంస్కృతి రాబోయే తరాలు తెలుసుకునేందుకు ఈ సమ్మక్క-ద గ్లోరి ఆఫ్ మేడారం ఉపయోగపడుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారు, ప్రతి ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లలతో ఈ పుస్తకం చదివించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com